

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 20, మార్చి 2026 | 16 పేజీలు




# ముగ్గురు మొనగాళ్లు...

- డీజిల్ గుట్టు.. రహస్య గది
- అఫీషియల్ కాదు.. అంతా ప్రైవేట్..!

కరీంనగర్ కార్పొరేషన్,ప్రభాతవార్త: కరీంనగర్ నగర కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా పరిసర ప్రాంతంలో ఉన్న ఓ రహస్య గది మర్మం బల్దియా డీజిల్ బిల్లుల వ్యవహారంలో కొత్త మలుపు తీసుకొచ్చిందనే చెప్పుకోవచ్చు..అధికారిక రికార్డులకు దూరంగా, ఆ గదిలోనే డీజిల్ బిల్లులు తయారయ్యాయన్న ఆరోపణలు వినిపించడం నగరంలో చర్చనీయాంశంగా మారింది.

2లో

## కాంగ్రెస్ సీనియర్లకే.. ఆ వార్నింగ్

ముఖ్యమంత్రి భాష బాధాకరం

అధికారంలోకి వస్తే, వందేమాతరం గుర్తుండేలా చేస్తాం

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్



2లో

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తనదైన శైలిలో విరుచుకు పడ్డారు. శనివారం కరీంనగర్‌లో మీడియా ప్రతినిధులు,పార్టీ కార్యకర్తలతో కలిసి ఉగాది వేడుకల్లో పాల్గొన్న ఆయన,రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు అసమ్మతి రాగాలు వినిపిస్తుండటంతో, వారిని హెచ్చరించేందుకే తొక్కుకుంటూ వచ్చా.. ఇంకా తొక్కుతాఖి అనే భాష రేవంత్ రెడ్డి వాడుతున్నారని విమర్శించారు.

## కొండగట్టు అంజన్న ఆలయ ఈవోగా అంజనా రెడ్డి



2లో

మల్యాల ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రం కొండ గట్టు శ్రీ ఆంజనే య స్వామి ఆలయ ఈవోగా ఎస్ అంజనా రెడ్డి నియ మితులయ్యారు. హైదరా బాద్ ఆలయంలో ఈవోగా పనిచేసిన ఆయనకు పదో న్నతి కల్పిస్తూ కొండగట్టు అంజన్న ఆలయానికి ఈవో గా బదిలీ చేశారు. ఇక్కడ పనిచేసిన శ్రీకాంతరావును బదిలీ చేసి వేములవాడ రాజన్న ఆలయ ఈవో రమాదేవికి కొండగట్టు అదనపు బాధ్యతలను అప్పగించిన 15 రోజులకే పూర్తి బాధ్యతలతో అంజనారెడ్డిని కొండగట్టుకు ఈవోగా బదిలీ చేశారు,

## అంతుచిక్కని వ్యాధితో ఎండిపోతున్న వేపచెట్లు..

- ఉగాది పండుగపూట..
- పచ్చడిలో వేపుపువ్వు కరువాయే..
- ఇక్కట్లు పడ్డ ప్రజలు..
- రెండు కొమ్మలు ఇరవై రూపాయలు..

2 లో



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగు సంవత్సరాల క్రితమే అనేక జిల్లాలలో వేప చెట్టు ఉనికికే ప్రమాదం వాటిల్లే వైరస్ వ్యాధులు సోకడంతో రాష్ట్రంలో లక్షలాది వేపచెట్లు ఎండిపోయాయి. కొంత కాలానికి వైరస్ తగ్గి కొన్ని చెట్లు తిరిగి పున:ర్జివనం పోసుకున్నాయి. వేపచెట్ల మనుగడ మానవాళి మనుగడకే అత్యంత ప్రమాదకరమని రాష్ట్ర ప్రభుత్వం ఎండిపోతున్న చెట్లపై దృష్టి సారించాలని ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా గొంతెత్తి గోషించిన ప్రభుత్వాలు అంతగా స్పందించలేదు.

# ముగ్గురు మొనగాళ్లు..?

## డీజిల్ గుట్టు.. రహస్య గది

## అఫీషియల్ కాదు..అంతా ప్రైవేట్..!

**కరీంనగర్ కార్పొరేషన్,ప్రభాతవార్త:** కరీంనగర్ నగర కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా పరిసర ప్రాంతంలో ఉన్న ఓ రహస్య గది మర్మం బల్దియా డీజిల్ బిల్లుల వ్యవహారంలో కొత్త మలుపు తీసుకొచ్చిందనే చెప్పుకోవచ్చు..అధికారిక రికార్డులకు దూరంగా, ఆ గదిలోనే డీజిల్ బిల్లులు తయారయ్యాయన్న ఆరోపణలు వినిపించడం నగరంలో చర్చనీయాంశంగా మారింది.

### బిల్లుల కేంద్రంగా..రహస్య గది..!



సాధారణంగా ప్రభుత్వ కార్యాలయాల్లో జరగాల్సిన డీజిల్ వినియోగ లెక్కలు, బిల్లుల ఆమోదం వంటి ప్రక్రియలు.. నిబంధనలకు విరుద్ధంగా బయట సాగడం అనేక అనుమానాలకు తావిస్తోంది.తెలంగాణ చౌరస్తా దగ్గర ఉన్న ఓ ప్రైవేట్ భవనంలోని గది కొన్ని నెలల పాటు ప్రత్యేక కార్యకలాపాలకు వేదికగా ఉపయోగించబడిందని విశ్వసనీయ సమాచారం.. సాధారణంగా కనిపించే ఆ గదిలోనే డీజిల్ వినియోగానికి సంబంధించిన బిల్లులు సిద్ధం చేసి, తరువాత వాటిని అధికారికంగా సమర్పించినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### ఎవరి పాత్ర ఎంత..?

ఈ వ్యవహారంలో ఓ ప్రభుత్వ ఉద్యోగి,ప్రభావశీల నేతతో పాటు అతని సన్నిహిత వ్యక్తి పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత వ్యక్తుల పేర్లు బయటకు రాకపోయినా మూడు పువ్వులు,ఆరుకాయలుగా వ్యవహారం నడిచిందన్న వార్తలు బలంగా వినిపిస్తున్నాయి.

### అధికారిక వ్యవస్థకు దూరంగా...?

సాధారణంగా డీజిల్ బిల్లులు గణాంకాలు మున్సిపల్ నిర్దిష్ట విధానాల ప్రకారం అధికారుల సమక్షంలో చేయాల్సి ఉంటుంది.. కానీ ఆ రహస్య గది వినియోగం జరిగితే,అధికారిక విధానాలకు తిలోదకాలు చెప్పినట్లే అనే విమర్శలు లేకపోలేదు...ప్రభుత్వ నిధుల వినియోగంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఆ గది యాజమాన్యం,అక్కడ జరిగిన కార్యకలాపాలు, ఉపయోగించిన వ్యక్తుల వివరాలు వెలుగులోకి వస్తేనే అసలు నిజాలు బయటపడే అవకాశం ఉందనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

### నిజాలు బయటపడతాయా..?

ఇప్పటికే డీజిల్ బిల్లుల వ్యవహారం పలు అనుమానాలకు దారితీస్తుండగా, ఈ"రహస్య గది" అంశం కొత్త కోణాన్ని తెరపైకి తీసుకొచ్చింది. ఈ రహస్య గది యజమాని ఎవరు? అక్కడ ఎవరెవరు భేటీ అయ్యేవారు? సీసీ టీవీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తే మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపితే తప్ప ఈ "డీజిల్ మంటల" వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరో బయటపడరు. ఏది ఏమైనా గతంలో జరిగిన డీజిల్ బిల్లుల వ్యవహారం, మళ్ళీ జరగకుండా ప్రభుత్వ పెట్రోల్ బంకుల్లోనే బల్దియా ఖాతాలు ఉండాలని నగర అభివృద్ధిని కాంక్షించే ప్రజలు కోరుకుంటున్నారు.అధికారులు ఏ విధంగా స్పందించి నిర్ణయాలు తీసుకుంటారో వేచి చూడాలి...

# కాంగ్రెస్ సీనియర్లకే.. ఆ వార్నింగ్

## ముఖ్యమంత్రి భాష బాధాకరం

## అధికారంలోకి వస్తే, వందేమాతరం గుర్తుండేలా చేస్తాం

## కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. శనివారం కరీంనగర్‌లో మీడియా ప్రతినిధులు,పార్టీ కార్యకర్తలతో కలిసి ఉగాది వేడుకల్లో పాల్గొన్న ఆయన,రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు అసమ్మతి రాగాలు వినిపిస్తుండటంతో, వారిని హెచ్చరించేందుకే తొక్కుకుంటూ వచ్చా.. ఇంకా తొక్కుతాఖీ అనే భాష రేవంత్ రెడ్డి వాడుతున్నారని విమర్శించారు. ప్రజలు ఆశీర్వదిస్తే పదవి వచ్చిందని చెప్పాల్సింది పోయి, ఇలాంటి అహంకారపూరిత భాష వాడటం ప్రజలు అసహ్యించుకుంటున్నారనీ తెలిపారు.

### వందేమాతరం వివాదంపై మౌనం ఎందుకు..?

శాసనసభలో వందేమాతరం గేయ ఆలాపనను ఎంఐఎం ఎమ్మెల్యేలు బహిష్కరించడాన్ని బండి సంజయ్ ఖండించారు. జాతీయ గేయాన్ని అవమానించినా స్పీకర్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. బీజేపీ అధికారంలో ఉంటే ఎంఐఎం నేతల మెడలు వంచి వందేమాతరం పాడించేవాళ్లమని సంచలన వాఖ్యలు చేశారు. భారతీయతను గౌరవించని వారిని కటకటాల్లోకి నెట్టేవాళ్లమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు దాదాపు రూ.41,000 వేల కోట్లు బాకీ పడిందని



వివరించారు..ఒక్కో రైతుకు ఎకరాకు రూ.30,000, వ్యవసాయ కూలీలకు రూ.36,000 చొప్పున ప్రభుత్వం ఇవ్వాల్సి ఉందన్నారు. తక్షణమే ఈ బకాయిలను రైతుల ఖాతాల్లో జమ చేయాలని, లేదంటే కాంగ్రెస్ మంత్రులను, ఎమ్మెల్యేలను నిలదీయాలని రైతులకు పిలుపునిచ్చారు.

### మూసీ ప్రక్షాళనపై వైఖరి:

మూసీ నది పునరుజ్జీవానికి బీజేపీ వ్యతిరేకం కాదని, కానీ పేదల ఇళ్లను కూల్చడాన్ని సహించబోమని బండి సంజయ్ పునరుద్ఘాటించారు. గుజరాత్‌లోని సబర్మతి తరహాలో బాధితులకు ఇళ్లు కట్టించి, అన్ని హామీలు నెరవేర్చిన తర్వాతే ప్రక్షాళన చేపట్టాలని డిమాండ్ చేశారు.తనకు కేటాయించిన శాఖపై మంత్రి శ్రీధర్ బాబు చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తూ.. కేంద్రంలో హోంశాఖ అత్యంత కీలకమైనదని, ప్రధాని మోదీ తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు ఇచ్చారని చెప్పారు. బీసీ,ఎస్సీ, ఎస్టీలకు సముచిత స్థానం కల్పించిన ఘనత బీజేపీదేనని ఆయన పేర్కొన్నారు.

# కొండగట్టు అంజన్న ఆలయ ఈవోగా అంజనా రెడ్డి



**మల్యాల/ ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండ గట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ఈవోగా ఎస్ అంజనా రెడ్డి నియమితులయ్యారు, హైదంబాద్ ఆలయంలో ఈవోగా పనిచేసిన ఆయనకు పదోన్నతి కల్పిస్తూ కొండగట్టు అంజన్న ఆలయానికి ఈవోగా బదిలీ చేశారు, ఇక్కడ పనిచేసిన శ్రీకాంతరావును బదిలీ చేసి వేములవాడ రాజన్న ఆలయ ఈవో రమాదేవికి కొండగట్టు అదనపు బాధ్యతలను అప్పగించిన 15 రోజులకే పూర్తి బాధ్యతలతో అంజనారెడ్డిని కొండగట్టుకు ఈవోగా బదిలీ చేశారు, ఈ మేరకు ఆయన గురువారం కొండగట్టు లో బాధ్యతలను చేపట్టారు, ఆయన రాక సందర్భంగా ఆలయ అర్చకులు సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికి అంజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం బాధ్యతలు చేపట్టిన ఈవోను ఆలయ అధికారులు అర్చకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు, ముత్యంపేట సర్పంచ్ దారం ఆదిరెడ్డి, ఉపసర్పంచ్ ముత్యంరెడ్డి కూడా ఇవ్వను కలిసి సన్మానించారు.

# ప్రజల సుఖశాంతులే లక్ష్యం

## కార్పొరేషన్ అభివృద్ధికి అందరూ తోడ్పడాలి మేయర్ మహంకాళి స్వామి

**ఎన్టీపీసీ,ప్రభాతవార్త:** ఎరావ్ ఎటెర్నా మేనేజింగ్ డైరెక్టర్ పుప్పాల అభినందన్ రావు, డైరెక్టర్ విక్రమ్ సింహ రావు ఆధ్వర్యంలో గురువారం ఎన్టీపీసీలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు నూతన సంవత్సరమైన ఉగాది సందర్భంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. అలాగే కార్పొరేషన్ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతిపల్లి ఎల్లయ్య, రెండో డివిజన్ కార్పొరేటర్ వెంగళ బాబు, 34వ డివిజన్ కార్పొరేటర్ బొడిగ సప్నప్రియ భరత్ గౌడ్, మాజీ కార్పొరేటర్ పద్మలత, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



# అంతుచిక్కని వ్యాధితో

# ఎండిపోతున్న వేపచెట్లు..

మొదటిపేజీ తరువాయి

గురువారం తెలుగు ప్రజల తొలిపర్వదినం శ్రీపరాభవనామ సంవత్సర (ఉగాది) కావడంతో షెడ్ రుచులతో ఉగాది పచ్చడి స్వీకరించవల్సిన తొలి తెలుగు పండుగ. అలాంటిది పల్లెల్లో, పట్టణాల్లో గురువారం తెలుగు క్యాలెండర్ ప్రకారం శ్రీ పరాభవనామ సంవత్సరం గురువారం ప్రారంభం కావడంతో ప్రజలు కోటి ఆశలతో గతాన్ని విశ్లేషించుకుని కొత్త విజయాలవైపు సాగిపోవాలని తొలిపండుగ గుర్తు చేస్తుంది. పల్లెలు మొదలుకుని పట్టణాల వరకు ఈరోజు గురువారం నాడు చింతపులుపు, కారం, మామిడికాయ ఒగరు, బెల్లం, ఉప్పు, వీటితో పాటు అత్యంత ప్రధానమైనది వేప చెట్టు పూత (చేదు) ఈ ఆరు షెడ్‌రుచులతో కొత్త సంవత్సరం ప్రారంభించే ఈ దినాన గత వారం రోజులుగా ప్రజలు ఎక్కడ ఆరోగ్యకరమైన వేపచెట్టు పూతపూసి ఉందో పల్లెల్లో వెతుకులాడినప్పటికి, ఎక్కడ చూసిన వేపచెట్లు అనేక వైరస్ వ్యాధులు సోకి ఎర్రబారిపోయి, మరికొన్ని చోట్ల పసుపుపచ్చగా మారి చెట్లు, మండలు, కొమ్మలు, రెమ్మలు మాడిపోతున్నాయి. ఎండిపోతున్న వేపచెట్లపై శాస్త్రవేత్తలు కొంత కాలంగా పరిశోదనలు చేస్తున్నారు. వేపచెట్లకు.. డై బ్యాక్ డిసీజ్ శిలీంద్రీయ వ్యాధి సోకడంతో వేపచెట్టు ఉనికికే ప్రమాదం పొంచిఉందంటున్నారు. దీనికి ప్రధాన కారణం అత్యధిక వర్షాలు కురవడం, తేమతో కూడిన వాతవారణం వల్ల ఈ వైరస్ వేపచెట్లకు సోకి అవి ఎరుపుగా మారి ఎండిపోతూ, గాలిద్వారా అతివేగంగా ఇతర చెట్లకు వ్యాపించి, ముందు చెట్టుపైభాగం ఎండి క్రమంగా వ్యాపించి, చెట్టు పూర్తిగా ఎండిపోతుంది. ఎండిన చెట్టులోని వ్యాధి కారకాలు గాలిద్వారా మరో చెట్టుకు వ్యాపిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఈ డై బ్యాక్ డిసీజ్ శిలీంద్రీయ వ్యాధి విస్తరించింది. ఇప్పటికైన నివారణ చర్యలు చేపట్టకపోతే రానున్న భవిష్యత్తులో వేపచెట్టు జాతికి ప్రమాదం వాటిల్లుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గురువారం ఉగాది పర్వదినం కావడంతో పట్టణాలలో 30-50 రూపాయలు, హుజురాబాద్, జమ్మికుంట పట్టణాలలో రెండు వేప పువ్వు కొమ్మలు 20-30 రూపాయలు చెల్లించి కొనుగోలు చేయవల్సి వచ్చింది.

### ఆయుర్వేదంలో వేపచెట్టు దివ్య ఔషదం..

భారతీయ ఆయుర్వేద శాస్త్రంలో వేపచెట్టు, వేప ఆకులు, వేప పుల్లలు, వేప పువ్వు, వేప గింజలు గొప్ప ఔషదంగా అనేక ఔషదాల తయారిలో వినియోగిస్తుంటారు. వంద సంవత్సరాల క్రితం తెలంగాణ గడ్డపై మసూచి వ్యాధి(అమ్మవారు) సోకి మన ప్రాంతంలో వేలాది మంది మృత్యువాత పడ్డారు. ఆరోజుల్లో ఈ వ్యాది సోకిన పిల్లలను, పెద్దలను వేపచెట్టు ఆకుతెంపి, ఆ ఆకులో వారాల తరబడి పడుకోబెట్టడంతో అలాంటి వైరస్ వ్యాధి వేప ఆకు ఔషదం వల్ల మటుమాయమైపోయి, లక్షలాది మంది ప్రాణాలను కాపాడగల్గింది. ఇది ఇలా ఉండగా, తెలంగాణ గడ్డపై నేటికి ప్రకృతి వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతాంగం వేప కాయలను పొడిగా చేసుకుని పంటలకు ఎరువుగా వాడడం వల్ల ఎలాంటి తెగుళ్ల బారిన పడకుండా పంటలకు సత్వనిచ్చి మంచి దిగుబడులు వస్తాయని రైతులు ఆవేదన



వ్యక్తం చేస్తున్నారు. వేపపిండి, వేపనూనె నేడు ఔషదాలలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. అన్ని రకాల వృక్షాలకంటే ఒక వేపచెట్టు తన జీవితకాలంలో వందలకోట్ల రూపాయల విలువ చేసే స్వచ్ఛమైన ఆక్సిజన్‌ని అందిస్తుందని శాస్త్రజ్ఞులు వాపోతున్నారు. ఇప్పటికైన ప్రభుత్వాలు వేపచెట్ల జాతిని పరిరక్షించవల్సిన బాధ్యత ప్రభుత్వంపైన, శాస్త్రవేత్తలపైన ఉంది.

### ఉగాది పచ్చడికి వేప పువ్వు కరువు..

గురువారం తెలుగు ప్రజల తొలి పర్వదినం ఉగాది పండుగ అనగా.. యుగాలకే ఆది రోజు బ్రహ్మదేవుడు సృష్టిని పుట్టించిన రోజు ఈ ఉగాది పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రజలు ప్రతియేట తెలుగు రాష్ట్రాలలో అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. మార్కెట్‌లో ఉగాది పచ్చడికి కావల్సిన పదార్థాలు అన్ని దోరుకుతున్న రెండు రూపాయలకు, ఐదు రూపాయలకు దొరికే వేపు పువ్వు పుష్కలంగా దొరకకపోవడం, దొరికిన వేపచెట్లకు వ్యాధులు రావడంతో ప్రజలు భయం భయంగా వేప పువ్వు కొనుగోలుకు ముందుకు అడుగులు వేసారు. వేపపువ్వు లభించని చోట షెడ్‌రుచులలో కరివేపాకు, తులసాకులను వాడుకున్నారు. ఏదిఏమైనప్పటికి తెలంగాణ పల్లెల్లో వేపపువ్వుకోసం ప్రజలు గురువారం వెతుకులాడే పరిస్థితులు దాపరించడం దురదృష్టకరం. ఇప్పటికైన వేపచెట్టు జాతిని రక్షించుకోవడం మనందరి బాధ్యతగా ఈరోజు నుండే స్వీకరిద్దాం.

# జగిత్యాలలో వీర హనుమాన్ విజయయాత్ర కరపత్రం ఆవిష్కరణ

## హిందూ బంధువులు ఐక్యంగా తరలిరావాలని పిలుపు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల,విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీ శనివారం జగిత్యాల పట్టణంలో నిర్వహించనున్న"వీర హనుమాన్ విజయయాత్ర"గోడ పత్రికను గురువారం స్థానిక విహెచ్‌పి కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విహెచ్‌పి జిల్లా అధ్యక్షులుబోయిని పద్మాకర్,ఉపాధ్యక్షులు,గడ్డం వేణుగోపాల్ రెడ్డి హాజరై కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా నగర అధ్యక్షులు జిట్టవేణి అరుణ్ కుమార్ మాట్లాడుతూ హిందూ సమాజాన్ని సంఘటితం చేసే లక్ష్యంతో ఈ విజయయాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 28వ తేదీ శనివారం మధ్యాహ్నం స్థానిక మడలేశ్వర స్వామి ఆలయం నుండి ప్రారంభమయ్యే ఈ యాత్ర మంచినీళ్ళ బావి, టవర్ సర్కిల్, తహసిల్ చౌరస్తా మీదుగా జంబి గద్దె వరకు అత్యంత వైభవంగా సాగుతుందని వివరించారు.హిందూ బంధువులందరూ రాజకీయ పార్టీలకు



అతీతంగా,ఐక్యంగా ఈ యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.హిందువుల ఆత్మాభిమానాన్ని, ఐక్యతను చాటిచెప్పేలా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్, కోశాధికారి మామిడాల రాములు, బజరంగదళ్ నగర సంయోజక్ కనికరపు విశ్వనాథ్, నగర కార్యదర్శి వడ్లగట్ల భూమేష్, వివిధ విభాగాల ప్రముఖులు అనుపురం శ్రీధర్, రాజేంద్రప్రసాద్, కౌన్సిలర్లు ఆరువ లక్ష్మి, నాగరాజు, శ్రీనివాస్, శ్రీధర్, భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసీఎస్ రాజు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, హిందూ బంధువులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు వర్తక వ్యాపార సంఘం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల పట్టణ మున్నూరు కాపు వర్తక వ్యాపార సంఘం ఆధ్వర్యంలో గురువారం ఉగాది పచ్చడి బూరేల పంపిణీ చేశారుసంఘం అద్యక్షులు దీటి అంజయ్య , ప్రదాన కార్యధర్శి జంగిలి రవి ఆద్వర్యంలో పరాభవ నామ సంవత్సర ఉగాది పచ్చడి బూరేల పంపిణ కార్యక్రమాన్ని జగిత్యాల పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, మాజీ జిల్లా చైర్ పర్సన్ దావ వసంత సురేష్ లు ఉగాది పచ్చడి బూరేల పంపిణి ప్రారంభించారు. అనంతరం ఇటీవల నూతనంగా ఎన్నికైన మున్నూరు కాపు మున్సిపల్ చైర్ పర్సన్ మరియు కౌన్సిలర్ సభ్యులను ఘనంగా సన్మానించారు ..ఈకార్యక్రమంలో వోద్నాల రాజశేఖర్, గౌరవ సలహాదారులు బండారి రాజ్ కుమార్,కౌన్సలర్లు కొక్కు అనితగంగాధర్, పిట్ట ధర్మరాజు, కూతురు రాజేష్, చీటి లక్ష్మి నారాయణ, కూతురు శేఖర్,ఎంప్లాయిస్ యూనియన్ కందుకూరి రవిబాబు, బిజేపి నాయకులు, పుప్పాల శ్రీనివాస్, జర్నలిస్ట్ వంగలరమేష్, విద్యావంతుల వేదిక కొత్త నరేష్, సంఘం ప్రదాన కార్యదర్శి చిట్ల రమణ,సంఘం ఉపాద్యక్షులు రాజేష్, కాలేజీ ప్రిన్సిపాల్ అరిగేల అశోక్, రిటైర్డ్ ఎంప్లాయిస్ హరి అశోక్ కుమార్,బత్తుల శంకర్, శంకర్,కొలగాని సత్తన్న,డాక్టర్ జంగిలి శశికాంత్,బొల్లోజి అరుణ్ కుమార్,అడప గంగన్న,కొలగాని మదు సుదన్,పాము సత్యం,జంగిలి మల్లీకార్జున్,ఎర్ర నర్సన్న,పాదం తిరుపతి, బైరం హరికిరణ్, అత్తినేని శ్రీనివాస్,చిట్ల రవీందర్, తుంగూరి సురేష్, రామిడి సురేందర్,చిట్ల శ్రీనివాస్, నీలి ప్రతాప్, మాసం రమేష్, జంగిలి అనిల్, ముస్కె శ్రీనివాస్, పూరేల్ల ప్రశాంత్, జంగిలి శశి,



వోడ్నాల మహేష్, వోడ్నాల రమేష్, బండారి రాజమల్లయ్య, కొలగాని మహేందర్,చుక్క సతీష్,కొలగాని వేణుగోపాల్, గంగం నరేందర్, కడారి రాజేందర్, రామిడి సాగర్, జంగిలి మల్లేష్, సత్యనారాయణ,జంగిలి రాజమౌళి, కొల్లూరి హరీష్,చెవుల మహేందర్, ముద్దం దేవయ్య, తిరందాస్ శంకర్, పిట్ట రాజన్న, గాదే అశోక్, రత్నాకర్, మున్నూరు కాపు వర్తక వ్యాపార సంఘం కార్యవర్గం సలహదారులు కొలగాని మదు,జంగిలి చంద్రమోలి, బారతపు లింగారెడ్డి, సిరిపురం రాజేష్, ఉపాద్యక్షులు రాచకొండ శ్రీనివాస్, వొడ్నాల శంకర్, అత్తినేని రవి,,కార్యదర్శి, సమీండ్ల చిరంజీవి, కొలగాని మహేందర్, సిరిపురం శ్రీకాంత్, కోశాధికారి తూం గంగాధర్,డైరెక్టర్ లు న్యాలం రవీందర్, రాఘం శెట్టి రాజేందర్, కొక్కు రవి, పుప్పాల ఉమాపతి, చక్రాల క్రిష్ణా, తదితరులు మున్నూరు కాపు నాయకులు పాల్గొన్నారు,.

# కన్నుల పండువగా శ్రీ శివ మల్లికార్జున స్వామి నాగవెల్లి పట్నం

**భక్తిశ్రద్ధలతో స్వామివారికి మొక్కులు**

**శివసత్తుల పూనకాలు, ఒగ్గు కళాకారుల విన్యాసాలతో హోరెత్తిన కాచాపూర్ గ్రామం**

**జూలపల్లి,ప్రభాతవార్త:**

జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో గురువారం యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ శివ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఒగ్గు పూజారులు గొల్లవారి కేతమ్మ మల్లన్న కళ్యాణం నిర్వహిస్తూ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో మహిళలు బోనాలతో, శివసత్తుల పూనకాలు,ఒగ్గు కళాకారుల నృత్యాలతో ఊరేగింపుగా వెళ్లి, శ్రీ శివ మల్లికార్జున స్వామి ఆలయంలో బోనాలు నైవేద్యంగా సమర్పించి, భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఒగ్గు కళాకారుల బృందంతో పచ్చ ముగ్గుల పట్నాలతో అగ్నిగుండాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు,గ్రామ ఉపసర్పంచ్ దాడి మనోహర్,దాడి కొమరయ్య, దాడి మురళి,దాడి శ్రీనివాస్,గ్రామ ప్రజలు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా పరాబావ నామ

# సంవత్సర ఉగాది వేడుకలు

**రుద్రంగి ప్రభాత వార్త :**



రుద్రంగి మండల కేంద్రంలో గల హనుమాన్ దేవాలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పంచాంగ శ్రవణం వేద పండితుల చే నిర్వహించారు. ఇట్టి పంచాంగ శ్రవణం గ్రామ సర్పంచ్ గండి నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామ ప్రజలందరికీ ఉగాది నూతన తెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరం ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో పాడి పంటలతో ఉండాలని ఆ భగవంతున్ని వేడుకున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, హనుమాన్ ఆలయ చైర్మన్ మాజీ జడ్పిటిసి గట్ల మీనయ్య,డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, శ్రీ బుగ్గ రాజరాజేశ్వర చైర్మన్ పల్లికొండ రెడ్డి,మాజీ ఆలయ చైర్మన్ కొమ్మిరె శంకర్, మాజీ సర్పంచ్ మాడిశెట్టి ఆనందం,తర్రే మనోహర్,తర్రె లింగం,వార్డు సభ్యులు పూదరి మహిపాల్, అంబటి శ్రీనివాస్, గంధం మనోజ్,ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## వైష్ణవి హత్య కేసులో హరి కుటుంబ సభ్యుల రిమాండ్

**కోరుట్ల రూరల్ (కోరుట్ల), ప్రభాతవార్త :**



మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన గంధం వైష్ణవి (20) హత్య కేసులో హరి కుటుంబ సభ్యులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పి రాములు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైష్ణవి హత్య కేసులో పోలీసుల దర్యాప్తు వేగవంతంగా కొనసాగుతుందన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు చిత్తారి హరిబాబు తన భార్యను కట్నం వేధింపుల నేపథ్యంలో హత్య చేసినట్లు ఆరోపణలు ఉండగా, దర్యాప్తులో భాగంగా నిందితుడు హరిబాబుకు సహకరించి, బాధితురాలిని కట్నం కోసం మానసికంగా, శారీరకంగా వేధించినట్లు తెలిసిన చిత్తారి లక్ష్మి (తల్లి), చిత్తారి ఆనంద్, చిత్తారి అశోక్ లపై కట్న వేధింపులు, హత్యకు ప్రేరేపించిన ఆరోపణలపై కేసు నమోదు చేశామన్నారు. మెట్పల్లి డిఎస్పి ఏ. రాములు ఆదేశాల మేరకు, ఎస్సై చిరంజీవి దర్యాప్తు చేపట్టి, ఈ కేసులో నిందితులు అయిన చిత్తారి లక్ష్మి , చిత్తారి ఆనంద్, చిత్తారి అశోక్ లను ఈ నెల ఈ 19న అరెస్ట్ చేసి, డిఎస్పి ముందు హాజరుపరచగా, డిఎస్పి వారిని న్యాయస్థానం ఎదుట హాజరుపరచి రిమాండ్‌కు తరలించిన్నట్లు ఎస్సై చిరంజీవి వివరించారు.

# ఉరివేసుకొని బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య

## దేవుని తండాలో విషాదం

**చందుర్తి ప్రభాత వార్త:**



చందుర్తి మండలం దేవుని తండాకు చెందిన విద్యార్థిని హైదరాబాద్ నారపల్లిలోని ఓ హాస్టల్ గదిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది,బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని అనుమానస్పద స్థితిలో ఉరి వేసుకొని మృతి చెందగా చందుర్తి మండలం దేవుని తండాలో గురువారం పండగ పూట విషాదం నింపింది. గ్రామస్తుల కథనం ప్రకారం దేవుని తండా చెందిన భానోతు తేజకవిత దంపతుల రెండవ కుమార్తె ఓ ఇంజినీరింగ్ కాలేజీలో బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతుంది,నందిని ప్రైవేట్ హాస్టల్ గదిలో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుందని వార్డెన్ బుధవారం రాత్రి సమాచారం ఇవ్వడంతో తల్లిదండ్రులు అక్కడికి తరలి వేళ్లారు. అక్కడి పోలీసులను తల్లిదండ్రులు తన కూతురు మృతికి కారణాలు తెలుపాలని కోరారు. కకుటుంబ సభ్యులు పోస్టుమార్టం అనంతరం నందిని స్వగ్రామమైన దేవుని తండాకు మృత దేహాన్ని తీసుకొచ్చి అంతక్రియలు నిర్వహించారు. దేవుని తండాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో చందుర్తి, రుద్రంగి, కోనరావుపేట పోలీసుల ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. పండుగ పూట విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనలో మునిగారు.

## అనారోగ్యంతో

# ఆటో డ్రైవర్ ఆత్మహత్య

**కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:**

అనారోగ్యంతో జెట్టి లచ్చయ్య (60) అనే ఆటో డ్రైవర్ ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వట్టిమల్ల గ్రామానికి లచ్చయ్య కుటుంబ పోషణ కోసం వాయిదా పద్ధతిలో ఆటో కొనుగోలు చేసిన లచ్చయ్య, కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో ఆటో నడపలేక కుటుంబ భారం పోషించలేక, జీవితం మీద విరక్తి చెంది పందిరి కట్టకు నైలాన్ పాడుతూ ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. మృతుని భార్య కనుకవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## జువ్వాడి భవన్ లో పంచాంగ శ్రవణం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :




పరాభవ నామ ఉగాది పండుగను పురస్కరించుకొని కోరుట్ల పట్టణం జువ్వాడి భవన్ లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో అర్చకులు ఉగాది పంచాంగ శ్రవణం చేపట్టారు. ఈ సందర్భంగా అర్చకులు అన్ని రాశుల వారి ఫలాలను వివరించారు.పరాభవ నామ సంవత్సరం వర్షాలు అధికంగా పడతాయని, పంటలు పంటలు చాలా మంచిగా పండి రైతులకు మంచి గిట్టుబాటు ధర వస్తుందని తెలిపారు. పశువులు ద్వారా పాల ఉత్పత్తి అధికంగా పెరుగుతుందని, పాలు పెరుగుకు మంచి రేట్లు వస్తాయని, అన్ని రాశుల వారికి రాశుల వారిగా ఫలితాలను వివరిస్తూ ఈ సంవత్సరం రాజు గురువు పై ఉన్నందున అందరూ అ దత్తాత్రేయ స్వామి ఆశీర్వాదం తీసుకుంటూ దక్షి ణామూర్తి స్తోత్రాలు, ఆంజనేయస్వామి, శివ కేశవుల ఆశీర్వాదం ముందుగా నవగ్రహాల ప్రదక్షి ణలు తప్పకుండా చేస్తూ శివ కేశవులు దత్తాత్రేయ స్వామి సుబ్రహ్మణ్య స్వామి అమ్మవారి ఆశీర్వాదం ఉన్నట్లయితే అన్ని శుభాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, మాజీ జడ్పిటిసి కొంతం రాజం, మార్కెట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

కోరుట్ల, ప్రభాతవార్త ::



పరాభవ నామ సంవత్సరం ఉగాది వేడుకలను పట్టణంలోని పలు ఆలయాల్లో ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ వేంకటేశ్వరాలయం, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం, శ్రీ నగేశ్వరాలయం, శ్రీ మహాదేవ స్వామి ఆలయం, శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం, శ్రీ అయ్యప్ప స్వామి, జ్ఞాన సరస్వతి మాతాలయం, శ్రీ అష్టలక్షి ్మ దేవాలయాల్లో ఉగాది పర్వదిన సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. కోరుట్ల మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడ కృష్ణారావు దంపతులు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆలయ పక్షాన వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఉగాది పచ్చడి అందజేసి, భక్తుల కోసం పంచాంగ శ్రవణం చేపట్టారు. ఈ వేడుకల్లో ఆయా ఆలయాల నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయానికి రూ.। లక్ష ॥వేల విరాళం

కోరుట్ల, ప్రభాతవార్త :

పట్టణంలోని అల్లమయ్యగుట్ట ప్రాంతంలో గల శ్రీ అయ్యప్ప స్వామి, జ్ఞాన సరస్వతి మాత ఆలయ ఆవరణలో రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ద్వాదశ జ్యోతిర్లింగ సహిత శ్రీ శివాలయానికి స్థానిక వాస్తవ్యులు డా. అందె వేంకటరాజంనరసమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు ప్రభుత్వ ఉపాధ్యాయులు అందె శివప్రసాద్మాధవి.. దంపతులు ..రూ. 1లక్ష 11వేల 111 లు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, గెల్లే శ్రీనివాస్ తో పాటు భక్తులు తదితరులు పాల్గొన్నారు



## ఉగాది కవి సమ్మేళనం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని టీచర్ క్లబ్ లో పరాభవ ఉగాది కవిగాయకుల సమ్మేళనం స్వేచ్ఛ సాహిత్య సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. కవులు గాయకులు పాడిన పాటలు, పద్యాలు, చెప్పిన కవితలు ఆహుతలను ఆకర్షింపజేశాయి. పది సంవత్సరాల నుంచి స్వేచ్ఛ సాహిత్య సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళనాలను నిర్వహించుకోవడం, అందులో భాగంగా కోరుట్ల లో కొత్త రచయితలను పరిచయం చేస్తూ ప్రోత్సహించడం అభినందనీయమనని పలువురు కొనియాడారు. అనంతరం కవులు, రచయితలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు నేరెళ్ల రామకృష్ణమూర్తి, ఓటారికారి చిన్న రాజన్న, మనోహరాచారి, కవిత, శ్యాంసుందర్, గౌతమ్, లింగం, చంద్రశేఖర్, భూమేశ్వర్, పుష్పలత, వెంకటేశ్వర్, శ్రీనివాస్, నరేందర్, జయంత్, చిన్నన్న, శంకరాచారి, శివానందం, విశ్వనాథం, స్వామి,గంగాధర్, దశరథం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

రామడుగు ప్రభాతవార్త:



మండల పరిధిలోని కృష్ణంపల్లి గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ లక్షి ్మ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా కన్నుల విందుగా నిర్వహించారు ఈ మేరకు వేద పండితులు కూర్మాచలం శ్రీనివాసాచార్యులు బైరి శ్రీకరాచార్యులు కూర్మాచలం రత్నాకరాచార్యులు కళ్యాణ మహోత్సవ ఘట్టాన్ని అపురూపంగా నిర్వహించి భక్తుల కు ఆశీర్వచనాలను అందజేశారు ఈ సందర్భంగా స్వామివారి విశిష్టతను కళ్యాణ మహోత్సవ ప్రాధాన్యతను వేదాలను చదువుతూ అత్యంత ప్రశస్తిగా కళ్యాణ ఘట్టాన్ని నిర్వహించారు అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఆలయ కమిటీ గ్రామస్తులు ప్రజాప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు

## ఆలయ అభివృద్ధికి విరాళం

రామడుగు ప్రభాతవార్త:

రామడుగు మండలంలోని వెంకట్రావుపల్లి అనుబంధ గ్ర్రామ క్రిష్టంపల్లి లో స్వయంభు గా వెలిసిన వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన సామాజిక వేత్తతూడి లచ్చన్న ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కోసం ఇరువై వేల రూపాయలు ఆలయ కమిటీ కీ విరాళంగా అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కత్తి సమతా మధు ఉప సర్పంచ్ బద్దం లక్ష్మారెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ తోట మహేందర్ ఆలయ కమిటీ సభ్యులు టి ఎల్ యువసేన కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# కోరుట్ల వార్త

## జిల్లా కేంద్రంలో నేడు ఇంటర్మీడియట్ మూడవ విడత మూల్యాంకనం ప్రారంభం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్ కె ఎన్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 20 .03.2026 శుక్రవారం నుండి మూడవ విడత మూల్యాంకనము ప్రారంభమవుతుంది అని క్యాంప్ ఆఫీసర్ బి నారాయణ తెలిపారు మూడవ విడతలో వృక్ష శాస్త్రము, జంతుశాస్త్రం, వాణిజ్య శాస్త్రం , చరిత్ర సబ్జెక్టులలో మూల్యాంకనము ప్రారంభించబడుతుంది ప్రభుత్వ, ప్రైవేటు, మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల, మైనారిటీ కళాశాల, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, కస్తూర్బా గాంధీ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు పై సబ్జెక్ట్స్ బోధించేవారు విధిగా మూల్యాంకన కేంద్రంలో పనిచేయుటకు ఉదయము 10 గంటలకు హాజరుకావలెను. మీ కళాశాల లాగిన్లలో గల ఆర్డర్స్ను డౌన్లోడ్ చేసుకుని ప్రిన్సిపాల్ ద్వారా రిలీవింగ్ ఆర్డర్ను తీసుకొని 20.03.2026 శుక్రవారం రోజున హాజరు కాగలరు. ఎవరైనా అధ్యాపకుల ఆర్డర్స్ కళాశాల లాగిన్లలో గనక లేనప్పుడు కళాశాల నుండి రిలీవింగ్ ఆర్డర్తో క్యాంప్ ఆఫీసర్ ని సంప్రదించగలరు మూల్యాంకన విధులలో ఎవరికి మినహాయింపు లేదని ఆర్డర్స్ వచ్చిన ప్రతి ఒక్కరూ విధులలో చేరవలసిందిగా టి జి బి ఐ ఇ నిబంధనల ప్రకారం విధులలో పాల్గొనని వారి పై చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు.

## శ్రీ రామాంజనేయ దేవస్థాన నూతన కమిటీ ఎన్నిక

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో గురువారం శ్రీ రామాంజనేయ దేవస్థాన కమిటీ నూతనంగా ఉగాది పర్వదినం సందర్భంగా అబ్బాపూర్ గ్రామ ప్రజల సమక్షంలో ఎన్నుకోబడింది. ఈ ఎన్నికలో గౌరవ అధ్యక్షులు సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు,అధ్యక్షులు గన్ను లక్ష్మారెడ్డి,ఉపాధ్యక్షులు మారం నాగరాజు,గాండ్ల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా గన్ను సత్యనారాయణ,కోశాధికారిగా పసునుంటి శ్రీనివాస్,సంయుక్త కార్యదర్శిగా కచ్చు శంకరయ్య,గాండ్ల రాజు,ప్రధాన కార్యదర్శి గా జంగం చంద్రమోళి,పెద్దిరెడ్డి గంగారెడ్డి,జెల్ల హరీష్,కార్యవర్గ సభ్యులుగా గుడిశెల నరసయ్య,కత్తెర్ల వెంకటయ్య,గన్ను మోహన్ రెడ్డి,చిప్ప శంకరయ్య,పబ్బాల శంకరయ్య,సిపెల్లి అంజయ్య, జన్నారం భాస్కర్,బొమ్మనవేణి అంజయ్య ఎన్నుకోబడినారు.ఈ కమిటీ సమక్షంలో ఈనెల 27వ తేదీన సీతారాముల వారి కళ్యాణం నూతనంగా అబ్బాపూర్ గ్రామంలో జరుపబడుతుంది.కావున అబ్బాపూర్ గ్రామ ప్రజలు,ఇతర గ్రామాల రామభక్తులు వచ్చి కళ్యాణ మహోత్సవాన్ని వీక్షి ంచి సీతారాముల వారి కృపకు పాత్రులు కాగలరు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడికి సన్మానం

చందుర్తి ప్రభాతవార్త

ఉగాది సందర్భంగా తెలంగాణ సాహితీ సంస్థ కరీంనగర్ జిల్లా శాఖ నిర్వహించిన కవి సమ్మేళనం లో చందుర్తి మండలం నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాలకు చెందిన సంపతి రమేష్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు కవిత గానానికి ప్రశంసిస్తూ సన్మానం చేశారు,ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ సమాజ చైతన్యంలో కవులు, రచయితల పాత్ర ఎంతో ముఖ్యమైనదని పేర్కొన్నారు. సమాజ గమనానికి గమ్యానికి దిశానిర్దేశం చేస్తూ స్ఫూర్తిగా నిలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాహితి సంస్థ ప్రధాన కార్యదర్శి మనవాడ శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్, మాడుగుల రాములు, 19 డివిజన్ కార్పొరేటర్ చైతన్య గౌడ్ పాల్గొన్నారు,సాహితి సంస్థ ద్వారా సన్మానం పొందిన ఉపాధ్యాయులు సంపతి రమేష్ ను పలువురు ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్తలు అభినందించారు.

# ముస్లిం సోదరులకు పవిత్ర మాసం రంజాన్

**-రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**

మంచిర్యాల ప్రతినిధి, మార్చి 19, ప్రభాతవార్త:



ముస్లిం సోదరులకు పవిత్ర మాసమైన రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం గ్రామంలోని మసీదులో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు, తోఫా పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాబు రావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని తెలిపారు. జైపూర్ మండలానికి 350 మంజూరు చేయగా ఇందారం గ్రామానికి 250 కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో పారిశుధ్యం, త్రాగునీరు, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ ఫైళ్ళ క్లియరెన్స్, ఇతర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఇందులో భాగంగా ప్రజాప్రతినిధులకు కార్యక్రమం అమలుపై శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు చేసి పలు రకాల వృత్తి విద్యలో శిక్షణ అందించి ఉద్యోగ, వ్యాపార అవకాశాలు కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఈద్ కా తోఫా కార్యక్రమంలో భాగంగా ముస్లిం సోదరులకు కానుకలు అందజేసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. మసీదు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ షెడ్ ను ప్రారంభించారు. అనంతరం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని ఎ జోన్ లో గల బిలాల్ మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

**-అధిక సంఖ్యలో వాహన పూజలు .**

**-సాంప్రదాయ పద్ధతిలో ఆలయానికి మేకపోతుల రథాలు**

ఓదెల ప్రభాత వార్త

పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు గురువారం ఉగాది పండుగ పర్వద్నిన సందర్భంగా వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకొని స్వామివారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు పోటెత్తారు ఉగాది పండుగ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు అర్చనలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు ఉగాది పండుగ పర్వదినాన వివిధ ప్రాంతాల నుండి ఆలయానికి అధిక సంఖ్యలో వాహనాలు తీసుకువచ్చి వాహనా పూజలు నిర్వహించారు అలాగే ఉగాది పండుగ సందర్భంగా ఓదెల మండలంలోని హరిపురం గ్రామానికి చెందిన యాదవ కులస్తుల ఆధ్వర్యంలో సంప్రదాయంగా గత 40 సంవత్సరముల నుండి ఆనవాయితీగా వస్తున్న మేకపోతుల రథం తో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ వచ్చి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు అదేవిధంగా



యాదవుల ఆరాధ్య దైవమైన శ్రీ మల్లికార్జున స్వామి కి చల్లా పెరుగు తీసుకువచ్చి భక్తులకు పంచిపెట్టారు ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం తో పాటు వివిధ గ్రామాల ఆలయాల్లో ఉగాది పండగ సందర్భంగా పంచాంగ శ్రవణం చేశారు శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ చీకట్ల ముండయ్య, మాజీ జెడ్పిటిసిలు గంట అక్షిత రాములు యాదవ్,ఈవో బి సదయ్య, ధర్మకర్తలు శ్రావణ్ కుమార్ జంగ కొమురయ్య తీర్థాల రాజారాం కటుకూరి సమ్మిరెడ్డి జీలుగ రవీందర్ తో పాటు ఇతర ధర్మకర్తలు జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి ఆలయానికి వచ్చిన భక్తుల సమక్షంలో వేద పండితులు, అర్చకులు భవాని లు వివిధ పేర్ల మీద పంచాంగంలో వివిధ రాశి ఫలాల గురించి తెలిపారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు

# పెద్దపల్లి ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి

**మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య ఆకాంక్షి ంచారు. గురువారం పెద్దపల్లి శాంతినగర్‌లోని శ్రీ కోదండ రామాలయంలో పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పంచాంగ శ్రవణ పఠనానికి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య ముఖ్యఅతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా నూగిల్ల మల్లయ్య మాట్లాడుతూ పట్టణ ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ నూతన సంవత్సరంలో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే విజయ రమణారావు సహకారంతో మున్సిపల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులకు, అర్చకులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఈ నెల 27 శుక్రవారం రోజున జరగబోయే శ్రీ సీతారాముల కళ్యాణ లగ్న పత్రికను అర్చకులు చైర్మన్‌కు, ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ముడుసు రాంరెడ్డి, సాంబిరెడ్డి, సారధి రెడ్డి, అనిల్ రెడ్డి, దొంతి రెడ్డి కరుణాకర్ రెడ్డి, ఆమనగంటి శ్రీనివాస్ రెడ్డి, కంది శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

# చెన్నకేశవస్వామి రథోత్సవం

**ఉగాది పూట భక్తులకు దర్శనమిచ్చిన స్వామి**

**మంగళ హారతులతో స్వాగతం పలికిన భక్తులు**

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని చెన్నకేశవ స్వామి రథాన్ని ఆలయ అర్చకులు ఊరేగించారు. గురువారం మండలంలోని సుద్దాల గ్రామంలో చెన్నకేశవస్వామి వ్రతంపై పురవీధుల గుండా ఊరేగించారు. స్వామివారికి మంగళహారతులతో భక్తులు స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ప్రతి ఏటా పండుగా సందర్భంగా భక్తుల కోసం స్వామివారు ఊరేగింపుగా మంగళ వాయిద్యాల,భక్తుల భజన సంకీర్తనల మధ్య రథంపై బయలుదేరారు. ఇక్కడ సర్పంచ్ నాగరాజ్, ఉప సర్పంచ్ సాయి, ఆలయ అర్చకులు మంగళగిరి లక్ష్మయ్య, కిష్టయ్య, చక్రపాణి, వేణు, వార్డు సభ్యులు ఉన్నారు

## డీసీసీ అధికార ప్రతినిధి సెగ్గెం రాజేశ్ నియామకం

**కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు లభిస్తుంది**

**కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్ సారథ్యంలో పూర్తి స్థాయి నూతన కార్యవర్గాన్ని నియమించారు. ఇందులో భాగంగా మంథని ప్రాంతానికి చెందిన సెగ్గెం రాజేశ్‌ను జిల్లా అధికార ప్రతినిధిగా నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సెగ్గెం రాజేశ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు, డీసీసీ అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో, మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక దృష్టితో జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరువవుతున్నాయని పేర్కొన్నారు. గతంలో మంథని మాజీ ఎంపీటీసీగా, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, మండల అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వెల్లడించారు.

## బిజెపి కార్యాలయంలో ఉగాది వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని బిజెపి కార్యాలయంలో గురువారం వైభవంగా ఉగాది వేడుకలను నిర్వహించారు. తీగుల్ల శ్రీకాంత శర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం వినిపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణతోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ పరాభవ ఉగాది నూతన సంవత్సరంతో ప్రజలు సుఖ శాంతులతో ఉండాలన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో భారత దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రేగుల మల్లికార్జున్, చంటి మహేష్, అంజిబాబు, బిజెపి కౌన్సిలర్లు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భీమన్న ఆలయంలో ఉగాది పంచాంగ శ్రవణం

వేములవాడ, ప్రభాతవార్త:





వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వరస్వామి దేవాలయంలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగలను గురువారం ఘనంగా నిర్వేహించారు. సాయంత్రం 4:30గంటలకు ఆలయ ప్రాంగణంలో జరిగిన పంచాంగ శ్రవణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ ఉప ప్రధాన అర్చకులు చంద్రగిరి శరత్ పంచాంగ పఠనం నిర్వహించగా, విప్ ఆది శ్రీనివాస్, ఆలయ ఈవో రమాదేవి చేతలు మీదుగా పండితులకు, అర్చకులకు సన్మానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు అర్చకులు స్వామివారి శేష వస్త్రం కప్పి ఆశీర్వచనాలు అందజేశారు. కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలు మాని సభకు సహకరించాలి

**-రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,**
**ఇంచార్జ్ ll వ వార్డు కొమిరెడ్డి లింగారెడ్డి**

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :
అసత్య ప్రచారాలు మాని సభకు సహకరించల ని గురువారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ 11వ వార్డు కొమిరెడ్డి లింగారెడ్డి పట్టణంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ బీసీ నాయకులు కోటి రూపాయల రోలెక్స్ వాచ్ తో అసెంబ్లీకి వచ్చారని అసత్య ప్రచారాలు వాట్సాప్ ద్వారా విదేశాల నుండి చేస్తూ వారిపై మచ్చ తేవడానికి ప్రయత్నిస్తున్నారని కొమిరెడ్డి లింగారెడ్డి మండిపడ్డారు ఆది శ్రీనివాస్ ధరించిన వాచ్ మైకేల్ కోర్స్ కంపెనీ గలది దాని విలువ పదివేల నుండి 40 వేల వరకు ఉంటుందని శాసనసభ ప్రాంగణంలో ఆయన తెలిపారు. ఈ వాచ్ ను తనకు తన మిత్రుడు బహుమతిగా ఇచ్చారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ నాయకులకు ఎవరికైనా ఈ వాచ్ పై ఆసక్తి ఉంటే 20 వేలు గాని 30 వేలు గాని ఇచ్చి ఈ వాచ్‌ను



సొంతం చేసుకోవాల్సిందిగా హితవు పలికారు. ఇకనైనా టిఆర్ఎస్ నాయకులు తమ మాటలను అదుపులో పెట్టుకొని అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించాలని బి ఆర్ ఎస్ నాయకులను సూచించారు ఈ సమావేశంలో విట్టంపేట్ సర్పంచ్ ఆరేళ్ల చిరంజీవి , కాంగ్రెస్ నాయకులు పుప్పాల శంకర్, ఆదర్శ రైతు కొమిరెడ్డి తిరుపతిరెడ్డి, ఏషాల రాజశేఖర్ రెడ్డి బిల్డర్ కలీం, దబ్బా మధు, అనిల్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా గంగాధర్

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని జగ్గాసాగర్ పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడిగా భోగ గంగాధర్‌ను గురువారం సంఘ సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.సంఘం సభ్యులు గ్రామంలో సమావేశమై అధ్యక్ష, కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షులు గంగాధర్ మాట్లాడుతూ..సంఘం అభివృద్ధికి సభ్యులు అందరి సహకారంతో కృషి చేస్తానని అన్నారు.ఈకార్యక్రమంలో సంఘ సభ్యులు మార్గం బ్రహ్మానందం,బండి శంకర్, తాటికొండ శ్రీనివాస్,గుండేటి గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు

మెట్ పల్లి కల్చరల్,ప్రభాతవార్త:



పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యం లోశ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. అడ్ హాక్ కమిటీ చైర్మన్ గంగుల సంతోష్ కుమార్ అధ్యక్షతన ఉత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా గంగుల సంతోష్ కుమార్ మాట్లాడుతూ..శ్రీపరాభవశ్రీ నామ సంవత్సరం విశిష్టతను వివరించారు. "పరాభవ అంటే పరాజయం కాదు.. మనలోని అహంకారాన్ని, భేదభావాలను ఓడించి (పరాభవం చేసి), వినయాన్ని, ఐక్యతను గెలిపించుకోవడం" అని ఆయన పేర్కొన్నారు. పద్మశాలీలు అందరూ గతంలోని విభేదాలను వీడి, ఈ కొత్త సంవత్సరంలో సరికొత్త ఉత్సాహంతో, సోదరభావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. పురోహితులు బుక్కమఠం సంతోష్ గారు పంచాంగ పఠనం చేయగా, హాజరైన పద్మశాలి కుల బాంధవులు భక్తిశ్రద్ధలతో పంచాంగ శ్రవణాన్ని ఆలకించారు. అనంతరం అందరికీ ఉగాది పచ్చడి వితరణ చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన ఏకైక పద్మశాలి కౌన్సిలర్ ధర్మపురి స్వరూప వేణుగోపాల్ ను సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా, పట్టణ పద్మశాలి సేవా సంఘం మాజీ అధ్యక్షులు గాజంగి సుదర్శన్, కేసుల సురేందర్, జోగరాజ గంగారం, ద్యావనపల్లి రాజారాం లను విశేష సేవలకు గాను ఘనంగా సత్కరించారు. దేవాలయ పునర్నిర్మాణ పనులను వేగవంతం చేసి పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడ్ హాక్ కమిటీ సభ్యులు, పట్టణ పద్మశాలి సంఘ నాయకులు ద్యావనపల్లి రాజారాం, సాంబారి ప్రభాకర్, కేసుల సురేందర్, గుంటుక విష్ణు, జోగరాజ గంగారం, మర్రి సహదేవ్,భీమనాతి సత్యం, సంకు ఆనంద్,గుంటుక సదాశివ్,ఆడెపు రమణ, పోతు సత్యనారాయణ, అందె గంగాధర్,మామిడాల శంకర్,గజం రవి,సాంబారి శ్రీనివాస్,ద్యావన్ పల్లి గణేష్, బేతు భాస్కర్, హన్మాండ్లు,నాగరాజు, వంశీ,లక్ష్మణ్, రవి సతీష్, జలందర్,వివిధ వాడకట్టు సంఘాల ప్రతినిధులు, పోపా సభ్యులు, పద్మశాలి కుల బాంధవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా మహరాజ్ సేవలాల్ వార్షికోత్సవ వేడుకలు

రుద్రంగి ప్రభాత వార్త :



రుద్రంగి మండలం బడి తండా గ్రామంలోని సేవాలాల్ మహరాజ్ మందిరము వార్షికోత్సవ వేడుకలను గురువారం ఆలయ కమిటీసభ్యులు వైభవంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఉదయం నుంచే ఆలయంలో అభిషేకము, హోమం జరిపించారు. జగదాంబ దేవికి,సేవాలాల్ మహరాజ్ వారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. నాయకులు జగదాంబ దేవి, సేవాలాల్ మహరాజ్ ను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి, సర్పంచ్లు మాలోత్ రాందాస్, భూక్య జవహర్లాల్, గుగులోత్ గంగాధర్, ఆలయ కమిటీ చైర్మన్ భూలక్ష్మణ్, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ హరిదాస్, ఉప సర్పంచ్లు వినోద్, తిరుపతి, నాయకులు మదన్ లాల్, నారాయణ, భూపతి, పూజారులు, ఆలయ కమిటీసభ్యులతో పాటు మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కలిసిన మున్సిపల్ చైర్మర్ వాణి శ్రీనివాస్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ని కలిసి శ్రీ పరాభవ నామ నూతన సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,అలాగే జగిత్యాల పట్టణ నాయకులు తదితరులుజగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని నివాసంలో కలిసి శ్రీ పరాభవ నామ నూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్లు,నాయకులు తదితరులు

## ఎమ్మెల్యేను కలిసిన ఆరెకటిక సంఘ సభ్యులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త**:జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని క్యాంపు కార్యాలయంలో కలిసిన జగిత్యాల ఆరెకటిక సంఘం సభ్యులు.జగిత్యాల కటికవాడలో ఆరెకటిక సంఘ భవనానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల మంజూరుకు కృషి చేస్తానని అన్నారు.



## ఘనంగా రామగిరి మండలంలో ఉగాది ఉత్సవాలు

రామగిరి ప్రభాతవార్త:
కరువు కాటకాలు లేకుండా వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడి పంటలు సుభిక్షంగా ఉండాలని సుఖ సంతోషాలతో జీవించాలని ప్రజలు కోరుకుంటూ పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉగాది పర్వదినం గురువారం ఘనంగా నిర్వహించుకొని శ్రీ పరాభవ నామ సంవత్సరానికి స్వాగతం పలికారు. ఇండ్లకు మామిడి తోరణాలు అలంకరించుకొని తీపి వంటలతో పాటు ఉగాది పచ్చడి తయారు చేసుకున్నారు పలు రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించారు. రామగిరి మండల కేంద్రంలోని సెంటినరీ కాలనీ శ్రీ కోదండ రామాలయం లో శ్రీ గోవర్ధనగిరి వేణు మనోహరా చార్యులు ఆధ్వర్యంలో పంచాంగం శ్రవణం నిర్వహించారు. అలాగే నాగ పెల్లి గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీ హనుమాన్ ఆలయంలో ఉగాది పర్వదినం సందర్భంగా గ్రామ సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ ఆధ్వర్యంలోప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అర్చకులచే పంచాంగ శ్రవణాన్ని ప్రజలకు వివరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారికి దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. అలాగే ఆదివారం పేట గ్రామంలోని పంచముఖ ఆంజనేస్వామి ఆలయంలో పురుహితులు రమేష్, నవీన్ లు పరాభవ నామ సంవత్సర పంచాంగ శ్రవణం ప్రజలకు వివరించారు. కల్వచర్ల గ్రామంలోని వేణుగోపాస్వామి ఆలయంలో ఉగాది పర్వదినం సందర్భంగా ఆలయ చైర్మన్ రేండ్ల కుమారస్వామి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో పంచాంగ శ్రవణాన్ని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు ,లద్నాపూర్ సర్పంచ్ వనంరామచంద్రరావు, ఐఎన్టియు సి ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎమ్మార్సీ రెడ్డి, కార్యదర్శి రవీందర్, ఎల్లంకి రామారావు, కల్వ చర్ల సర్పంచ్ రేండ్ల శారద,మైదం వరప్రసాద్, ఎల్లే రామ్మూర్తి, ఆరెల్లి విజయ, సాయిలు, చింతల శ్రీనివాస్ రెడ్డి చింతల కిషన్ రెడ్డి ఏలువాబుచ్చయ్య, వెంకన్న, మైదం లచ్చయ్య, ఊరకొండ వెంకన్న, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ సంఘం పడమటివాడ అధ్యక్షుడిగా నరసారెడ్డి

రుద్రంగి ప్రభాత వార్త :
రెడ్డి సంక్షేమ సంఘం పడమటివాడ నూతన కార్యవర్గం ను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులు గా కేసిరెడ్డి నర్సా రెడ్డి,ప్రధాన కార్యదర్శి బద్దం రవీందర్ రెడ్డి,కోశాధికారి సామ మోహన్ రెడ్డి,కార్యదర్శి గా గంగం మహేష్ రెడ్డి లను ఏకగ్రీవంగా సంఘ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉగాది పర్వదిన సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని అందులో భాగంగా గురువారం సంఘ నూతన కార్యవర్గం ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎన్నికైన అధ్యక్ష కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సిరిసిల్ల వార్త



## ఘనంగా ఉగాది సంబరాలు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం పరాభవ నామ సంవత్సర సందర్భంగా పలు ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగాది పచ్చడి శివనగర్ శివాలయంలో తయారు చేసి భక్తులకు పంపిణీ చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో...జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉగాది వేడుకలను జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం పంచాంగ శ్రవణాన్ని చదివారు. పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, సూర దేవరాజ్, ఆకునూరి బాలరాజ్, వెంగళ లక్ష్మీనరసు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా బి.ఆర్.ఎస్ కార్యాలయంలో జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో



జిల్లా భారతీయ రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో వేద పండితులచే పంచాంగ శ్రవణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మాజీ జెడ్పి చైర్ పర్సన్ అరుణ, మ్యాన రవి, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## భాషాభివృద్ధికి కవి సమ్మేళనాలు దోహద పడతాయి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

భాషాభివృద్ధికి కవి సమ్మేళనాలు ఎంతో అవసరమని బాల సాహితీవేత్త డాక్టర్ వాసవేణి పర్శరాములు అన్నారు.గురువారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనవీన సాహితి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది కవి సమ్మేళనం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన భాషను మనమే అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.సాయుధ పోరాటంలో ముందుండి పోరు చేసిన బద్దం ఎల్లారెడ్డి జన్మించిన గడపపై ఈ రోజు కవి సమ్మేళనం నిర్వహించడం గర్వించదగ్గ విషయం అన్నారు.ఈ కవి సమ్మేళనం కార్యక్రమానికి సంధానకర్తగా నవీన సాహితీ వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల రాజమౌళి



వ్యవహారించారు.ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్,ఉప సర్పంచ్,గంగాధర క్షేత్ర నిర్వాహకులు మూగు నాగరాజు శర్మ,ఆనందరావు ఫౌండేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు,డాక్టర్ జగన్ మోహన్ రావు,నవీన సాహితీ కార్యదర్శి రణం మల్లేశం మరియు కవులు తప్పెట వోదయ్య,బిల్ల సతీష్ కుమార్,రేగుల బిక్షపతి,సుగుణ,వై శ్రావణి,గైని శ్రీనివాస్ గౌడ్,వొల్లాల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## నేతన్నకు అరుదైన గౌరవం



**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ చౌరస్తాలో జోటా ఏర్పాటుతో నేతన్నలకు అరుదైన గౌరవం దక్కింది . మానవాళికి బట్టన్ నేసే నేతన్నకు అనునిత్యం ఉపయోగపడే జోట ను స్టాచ్యూగా పది రోడ్ల కూడలిలో ఏర్పాటు చేశారు. తమ వృత్తిని కృషిని గుర్తించి గౌరవం లభించినందుకు నేత కార్మికులు ప్రభుత్వానికి అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .ఈ జోట ( నాడే) మా జీవనోపాధికి, మా గుర్తింపుకు ప్రతీక అని నేత కార్మికుడు హరిప్రసాద్ అన్నారు.

## ముస్లిం సోదరులకు ప్రభుత్వ ఇఫ్తార్ విందు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జామా మసీదులో ప్రభుత్వం తరఫున మైనార్టీ సోదరులకు గురువారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.మండల మైనారిటీ అధ్యక్షులు జమాల్ ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు.శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల ప్రకారం ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రసాద్,వల్లంపట్ల సర్పంచ్ విజయ్,అధికార ప్రతినిధి పసుల వెంకన్న,మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాట్ల వీరేశం, అంతగిరి వినయ్ కుమార్,సోషల్ మీడియా అధ్యక్షులు కాసుపాక రమేష్,మత పెద్దలు,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఉగాది నాటక ప్రదర్శనలు

**ముస్తాబాద్ ప్రభాత వార్త:**

ఉగాది పర్వదినం రోజున అనాది నుండి వస్తున్న ఆచారాలను మరువకుండ గూడెం గ్రామ మాల సంఘం పెద్దమనుషుల ఆధ్వర్యములో సత్యవంతుడు,సావిత్రి,అశ్వపతి రాజుల వేషాలు వేసుకొని నాటక ప్రదర్శనలు, భజనలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాల సంఘం పెద్దమనిషి ఈరుగు నర్సయ్య మాట్లాడుతూ తాత ముత్తాతలనుండి వస్తున్న ఆచారాలను,పండుగలను,సంప్రదాయాలను మరచిపోకుండా అప్పటి పండుగలను ఘనంగా జరుపుకోవాలని అన్నారు.ప్రతి ఏటా ఉగాది పండగ రోజు సత్యవంతుడు,సావిత్రి, ఆశ్వపతి రాజుల వేషాలను వేసి,భజనలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ తాటీపెల్లి శంకర్,గుంటుకు ప్రసాద్,గంగమద్రి అనంతయ్య,ఇరుగు నరసయ్య,పల్లె దేవయ్య,గంగమద్రీ శ్రీను, సబ్బని మల్లేశం,ఏర్పూల రాజు, ఏర్పుల బుధయ్య తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా ఉగాది వేడుకలు

**భక్తిశ్రద్ధలతో సాగిన పంచాంగ శ్రవణం స్వామివారిని దర్శించుకున్న అశేష భక్తజనం**

**సిరిసిల్ల అర్బన్ (ప్రభాత వార్త):**

స్థానిక నెహ్రూ నగర్‌లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి, స్వామివారికి ప్రత్యేక పూజలు, విశేష అభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పండుగ వాతావరణంలో భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ ఉగాది వేడుకల్లో భాగంగా సాయంత్రం ఆలయ ప్రాంగణంలో పండితుల ఆధ్వర్యంలో ఖీపంచాంగ శ్రవణంఖీ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ నూతన పరాభవ నామ సంవత్సరంలో గ్రహగతులు, రాశి ఫలాలు, వాతావరణం, పాడిపంటలు ఎలా ఉండబోతున్నాయన్న విషయాలను పండితులు భక్తులకు కళ్లకు కట్టినట్లు వివరించారు. అనంతరం, ఉగాది పచ్చడిలోని షడ్రుచుల ప్రాముఖ్యతను భక్తులకు తెలియజేస్తూ, పచ్చడిని ప్రసాదంగా పంపిణీ చేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్తలు పాలుపంచుకున్నారు. అలాగే ఆలయ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు, సభ్యులు, నెహ్రూ నగర్ కాలనీ వాసులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అందరూ స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి, ఆశీస్సులు పొందారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌పై అసత్య ఆరోపణలు మానుకోవాలి

**జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్**

**చందుర్తి ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌పై బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలను మానుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గసికంటి ప్రభాకర్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. రాజకీయ లబ్ధి కోసం అనునిత్యం ప్రజల్లో ఉండే ప్రజా నాయకుడి వ్యక్తిత్వాన్ని కించపరచడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఆది శ్రీనివాస్ ధరించే వాచ్ విలువ కోటి రూపాయలంటూ జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని, ఇది పూర్తిగా ఫేక్ న్యూస్ అన్నారు.

ఈ అసత్య ప్రచారాల వెనుక కేటీఆర్ హస్తం ఉందని ఆరోపించారు. ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుండి ఎదిగిన బీసీ నాయకుడి ఎదుగుదలను చూసి ఓర్వలేకనే ఇటువంటి కుట్రలకు పాల్పడుతున్నారన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు వార్తలను ప్రసారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు .నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడిపై బురదజల్లడం దురదృష్టకరమని, రాజకీయాల్లో నిర్మాణాత్మక విమర్శలు ఉండాలి కానీ చిల్లర ఆరోపణలు సరి కాదన్నారు, రానున్న రోజుల్లో ప్రజలు టిఆర్ఎస్ కు ప్రజలు గట్టి బుద్ధి చెప్తారన్నారు

## ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



తెలుగు సంవత్సరాది స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలు గురువారము గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండలంలోని పలు గ్రామాలలో ఉగాది పర్వదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పర్వదిన వేడుకలు పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీ సీతారామస్వామి ఆలయ ఎదుట వాహనాల ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం చుట్టూ వాహనాల ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆలయంలో గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ పంచాంగ శ్రవణం గావించారు. గ్రామానికి చెందిన పెద్ద ఎత్తున ప్రజలు పంచాంగ శ్రావణంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు గ్రామ పురోహితులు ఆశీస్సులు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ పూజారి వేణు పంతులు తోపాటు గ్రామ పుర ప్రముఖులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆయా గ్రామాల్లో ఉగాది పర్వదిన వేడుకలు



**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

:తెలుగు నూతన సంవత్సరాది స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలను మండలములోని ఆయా గ్రామాల్లో ప్రజలు గురువారం ఘనంగా జరుపుకున్నారు.ఆయా గ్రామాల్లో ఉన్న ఆలయాల్లోపురోహితులు పంచాంగ శ్రవణం గావించారు.వల్లంపట్ల గ్రామ విశ్వనాథ ఆలయములోజరిగిన పంచాంగ శ్రవణ కార్యక్రమంలో సర్పంచ్ విజయ్ తో పాటు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు గ్రామ పురోహితులు ఆశీస్సులు అందజేశారు.కార్యక్రమంలో ఆలయ పూజారి హన్మాండ్లు శర్మ,ఆయా గ్రామ పుర ప్రముఖులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కడమెడ కళాసాహితి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం ఘనంగా కవులకు సన్మానం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని విజ్డమ్ పాఠశాలలో కడమెడ కళాసాహితి ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా కవి సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు కవులు, కళాకారులు పాల్గొని తమ కవితలను వినిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా మధు చక్రధర్ శర్మ, పర్లపల్లి జితేందర్, మల్లారపు రాజయ్య, ఏనుగు ఆదిరెడ్డి, తిరుపతి, సత్యానందం, నాంపల్లి శ్రీనివాస్, వెంట అశోక్, పెంట మల్లేశం తదితరులు తమ కవితలను వాచించి సభను అలరించారు. కార్యక్రమానికి ముందు పూజారి మధు చక్రధర్ శర్మ ఉగాది పంచాంగ శ్రవణం నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన గ్రామ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, ఉప సర్పంచ్ గుర్రం నర్సయ్యలు కవితలు చెప్పిన కళాకారులను శాలువాలతో సన్మానించి అభినందించారు. అదేవిధంగా కడమెడ కళాసాహితి సభ్యులు ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఉగాది పర్వదినాన కవి సమ్మేళనం నిర్వహించడం గొప్ప సంప్రదాయమని పేర్కొంటూ గ్రామ ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుర్రం నర్సయ్య, వార్డ్ మెంబర్ రాపర్తి నర్సింగం, కడమెడ కళాసాహితి అధ్యక్షులు మల్లారపు రాజయ్య, కార్యదర్శి ఇనుగంటి సత్యానందం, సభ్యులు డాక్టర్ పర్లపల్లి జితేందర్, ఏనుగు ఆదిరెడ్డి, నాంపల్లి శ్రీనివాస్, గ్రామస్తులు దీకొండ అశోక్, తిరుపతి, పెంట అశోక్, పెంట మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఓదెలలో ప్రభుత్వ విప్‌కు ఘన సన్మానం

## సెంట్రింగ్ లైటింగ్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ విజయ రమణారావు

ఓదెల, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పుణ్యక్షేత్రాలలో ఒకటైన పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ఉగాది పండుగ పర్వదినాన ఆలయానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియమితులైన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ను ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపి వారికి ఓదెల మల్లన్న ఆశీస్సులు ఉండి మరింత ఉన్నత పదవులు చేపట్టాలని నాయకులు కోరారుఈ సందర్భంగా స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం 15 లక్షల డి ఎం ఎఫ్ టి నిధులతో బీటి రోడ్ పై ఏర్పాటుచేసిన సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయ రమణారావు మాట్లాడుతూ ఆలయాన్ని ఒక ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తామని వారన్నారుఈ కార్యక్రమంలో నాయకులు గోపగోని సారయ్య గౌడ్,



ప్రకాశరావు ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య కాంట్రాక్టర్ ప్రదీప్ కుమార్ ఆలయ ఈవో బి సదయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ ఏఎంసీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు ఓదెల ఉప సర్పంచ్ గోపతి శ్రీలత ప్రవీణ్ ఆలయ ధర్మకర్తలు కట్కూరి సమ్మిరెడ్డి జంగం కొమరయ్య జిలుక రవీందర్ కొండ శ్రీనివాస్ గౌడ్ ఇతర డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# శ్రీ శివాంజనేయ స్వామిని దర్శించుకున్న జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల,రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల మండలం గోపాలరావుపేట గ్రామంలో ఉగాది పర్వదిన వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో,వైభవంగా నిర్వహించబడ్డాయి. నూతనంగా నిర్మించినశ్రీ శివాంజనేయ స్వామి దేవాలయాన్ని ఉగాది పండుగ పురస్కరించుకుని మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం జరిగిన ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావుపాల్గొని భక్తులకు,గ్రామ ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ క్రోధి నామ సంవత్సరంలో ప్రజలందరి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు,ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు.గ్రామంలో నూతనంగా నిర్మించిన ఈ ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకోవడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు,పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మోతే గ్రామ ఎరుకల సంఘం నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అభినందనలు

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం మోతే గ్రామ ఎరుకల సంఘం నూతన కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను గురువారం రోజున జగిత్యాలలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ భేటీలో నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే పుష్పగుచ్ఛాలు అందించి,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంఘ సభ్యులంతా ఐక్యమత్యంతో ఉంటూ,సంఘం అభివృద్ధికి,కుల బాంధవుల సంక్షేమానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మోతే గ్రామ సర్పంచ్ సంగెపు మహేష్,మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్,నాయకులు శ్రీరామ్ బిక్షపతి,నూతన కార్యవర్గం తరపున అధ్యక్షులు దాసరి పోచయ్య, ఉపాధ్యక్షులు శ్రీరామ్ రాజన్న,ప్రధాన కార్య దర్శి గంగాధర్,సంఘ సభ్యులు దాసరి తిరుపతి, పోచయ్య,ఎల్ల య్యతదితరులు పాల్గొన్నారు.

# వెలువ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల వెలమ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో ఉగాది పండుగ సందర్భంగా తీగుళ్ళ విశ్వనాథ శర్మ చే శ్రీ పరాభవ నామ నూతన సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించి,ఉగాది పచ్చడి స్వీకరించి ,ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఏడాది సకాలంలో వర్షాలు పడాలని, పాడిపంటలతో రాష్ట్రం అంతా సుభిక్షంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండి ,తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.మన ధర్మాన్ని మనం కాపాడుకుంటూ ఇతర మతాలను గౌరవించాలి అన్నారు.అనంతరం వెలమ సంక్షేమ సంఘం ఆద్వర్యం లో నూతనంగా ఎన్నికైన వెలమ కౌన్సిలర్ సభ్యులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో వెలమ సంక్షేమ సంఘం కార్యవర్గసభ్యులు,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త



# బలహీనతలను అధిగమించి విజయం వైపు అడుగులు వేయాలి

## -ఎస్ కె ఎన్ ఆర్ వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఈ తెలుగు సంవత్సరాది పరాభవ నామ సంవత్సరంలో మన లోని బలహీనతలను అధిగమించి విజయం వైపు అడుగులు వేయాలని వాకర్స్ ఆకాక్షించారు..ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో గురువారం ఎస్ కె ఎన్ ఆర్ వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలు నిర్వహించారు..వక్తలు ఉగాది పండుగ విశిష్టతను వివరిస్తూ కొత్త ఆశలతో జీవించాలని, నేటి కాలంలో ఉమ్మడి కుటుంబ ఆవశ్యకతను , అన్యోనాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.. సుమారు 200 మంది పాల్గొన్న వాకర్ లు కొత్త సంవత్సరంలో ఇంకా ఆరోగ్యం వైపు అడుగులు వేస్తూ నూతన ఉత్తేజంతో జీవనం కొనసాగిస్తామని ఉద్ఘాటించారు..అనంతరం ఉగాది పచ్చడి ఆరగించి, బూరెలు పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అరిగేల అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సమీండ్ల శ్రీనివాస్, వాకర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు గుండా సురేష్, సాగి శ్రీధర్ రావు, ఎర్ర నర్సయ్య, అంబారీ శ్రీనివాస్, పిల్లి శ్రీనివాస్, కౌన్సిలర్ లు రాజేష్, ధర్మరాజు, గంగాధర్, శంకర్, భూమయ్య, చల్ల లక్ష్మారెడ్డి, పురుషోత్తం రెడ్డి , బైరం హరికిరణ్, శ్రీధర్ రావు, పరంధాములు, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సింధూర కిరణాలు కవితా సంపుటి పుస్తక ఆవిష్కరణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణం లోని వేణుగోపాలస్వామి టెంపుల్ లో ఉగాది రోజున జగిత్యాల పట్టణానికి చెందిన కవి రాజా సాహెబ్ కస్తూరి రచించిన సింధూర కిరణాలు కవితా సంపుటి పుస్తక ఆవిష్కరణ గురువారం పట్టణానికి చెందిన పంచాంగ కర్త శ్రీ శ్రీమాన్ నంబీ వేణుగోపాల చార్య ఆవిషరించారు.. ఈ కార్యక్రమం లో పట్టణానికి చెందిన కవులు, విద్యావేత్తలు, పురాప్రముఖులు పాల్గొన్నారు.

# పంచాంగాల పంపిణీ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



ఉగాది పర్వదినం సందర్భంగా గురువారం జగిత్యాల శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం లో శ్రీమాన్ నంబి వేణుగోపాల చార్య కౌశిక ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు నిర్వహించి వేద పండితులకు పంచాంగల పంపిణీ నిర్వహించారు. అనంతరం పంచాంగ శ్రవణం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, నంబి మధు స్వామి, నంబి చిన్ను స్వామి, వాసుదేవ, కస్తూరి శ్రీనివాస్, రేపల్లె హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మున్సిపల్ కార్యాలయంలో ఉగాది వేడుకలు

<u>జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:</u>

జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో నూతన సంవత్సరమైన "ఉగాది" పర్వదినాన్ని పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించబడినవి. ఈ సందర్భంగా ప్రముఖ పండితులు శ్రీమాన్ నంబి వేణుగోపాల చార్య కౌశిక గారు పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించి, పరాభవ నామ సంవత్సరానికి సంబంధించిన గ్రహస్థితులు, ఫలితాలు మరియు ప్రజల జీవన విధానంపై ప్రభావాలను వివరించారు. నూతన సంవత్సరంలో సుభిక్షం, శాంతి, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షి ంచారు. మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల శ్రీనివాస్ కౌన్సిలర్లు ప్రత్యేక పూజలు నిర్వహించి, పరాభవ నామ సంవత్సరంలో జగిత్యాల పట్టణం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ, జగిత్యాల పట్టణ ప్రజలందరికీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణ ప్రజలు ఆయురారోగ్య



ఐశ్వర్యాలతో సుఖసంతో షాలతో జీవించాలని కోరుకున్నారు. ప్రజల సహకారంతో జగిత్యాల శాసన సభ్యులు సంజయన్న గారి ఆధ్వర్యంలో పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వేద పండితులు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.









## జగిత్యాల బైపాస్ రోడ్‌లో "హాసిని మెస్" ప్రారంభం సందర్శించిన మున్సిపల్ చైర్‌పర్సన్

<u>జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:</u>

జగిత్యాల పట్టణంలోని బైపాస్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన"హాసిని మెస్"గురువారం రోజున వైభవంగా ప్రారంభమైంది. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రారంభమైన ఈ మెస్‌ను జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ ప్రత్యేకంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె హోటల్ నిర్వాహకులు తిరుపతి లక్ష్మణ్ దంపతులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, పవిత్రమైన ఉగాది పండుగ రోజున నూతన వ్యాపారాన్ని ప్రారంభించడం శుభపరిణామమని, వినియోగదారులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందిస్తూ ఈ వ్యాపారం దిగ్విజయంగా కొనసాగాలని ఆకాంక్షి ంచారు. పట్టణ ప్రజలకు అందుబాటులో ఇటువంటి మెస్‌లు రావడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెస్ నిర్వాహకులు, స్థానిక నాయకులు, పట్టణ ప్రముఖులు





## రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ భవనంలో ఘనంగా ఉగాది వేడుకలు

<u>జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:</u>

జగిత్యాల పట్టణంలోని తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ భవనంలో గురువారం "శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది" వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. తెలుగు నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని పెన్షనర్లందరూ కలిసి సంప్రదాయబద్ధంగా పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బ్రహ్మణోత్తములు!!రవిప్రసాద్ భక్తులకు పంచాంగ శ్రవణం వినిపించారు. నూతన సంవత్సరంలో గ్రహగతులు, వర్షపాతం, ఆదాయ వ్యయాలు, రాశిఫలాల గురించి ఆయన సవివరంగా వివరించారు. అనంతరం, పండుగ ప్రత్యేకత అయిన షడ్రుచుల సమ్మేళనం ఉగాది పచ్చడి"ని అందరూ కలిసి సేవించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జిఆర్ఈఏ జగిత్యాల పెన్షనర్ జిల్లా అధ్యక్షులు, కరబూజ రవీందర్, ప్రధాన కార్యదర్శి, కొలిచాల రవీందర్, ఆర్థిక కార్యదర్శి గుండేటి గంగాధర్, అర్బన్ విభాగం నుండి అధ్యక్షులు, మెట్ట మల్లికార్జున్, కార్యదర్శి కంటె అంజయ్య, ఆర్థిక కార్యదర్శి వేల్పుల ప్రతాప్!!తమ బృందంతో హాజరయ్యారు.



## పర్యావరణంపై గొడ్డలి వేటు పొరండ్ల గ్రామంలో వందలాది చెట్ల నరికివే!

<u>జగిత్యాల మండలం రూరల్!!</u>

పొరండ్ల గ్రామంలో పర్యావరణానికి తీవ్ర విఘాతం కలిగించే ఘటన చోటుచేసుకుంది. రోడ్డుకు ఇరువైపులా చెరువు కట్టకు ఉన్న సుమారు!!125 నుండి 150 వరకు!!పచ్చని చెట్లను గ్రామపంచాయతీ అధికారులు నరికివేయడంపై స్థానికులు తీవ్ర స్థాయిలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనదారులకు ఇబ్బందిగా ఉన్నాయనే సాకుతో ఏకంగా చెట్లను నరికివేయడంపై గ్రామస్తులు మండిపడుతున్నారు. గ్రామ పరిధిలోని ప్రధాన రహదారుల పక్కన వృక్షాల చెట్ల కొమ్మలు విస్తరించి వాహనదారుల రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్నాయని గ్రామపంచాయతీ యంత్రాంగం భావించింది. అయితే, నిబంధనల ప్రకారం అడ్డుగా ఉన్న కొమ్మలను మాత్రమే తొలగించాల్సి ఉండగా పంచాయతీ అధికారులు ఏకంగా వందలాది చెట్లను పూర్తిగా నరికివేయడం గమనార్హం. !!కేవలం కొమ్మలను తొలగిస్తే సరిపోయే దానికి, చెట్లనే లేకుండా చేయడం పర్యావరణానికి హాని కలిగించడమేనని, ఒకవైపు ప్రభుత్వం పర్యావరణాన్ని కాపాడడానికి చెట్లను నాటాలంటూ కోట్లాది రూపాయలు ఖర్చు చేసి మొక్కలు నాటుతుంటే, ఉన్న చెట్లను ఇలా నరికివేయడం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. ఎండాకాలం సమీపిస్తున్న తరుణంలో నీడను ఇచ్చే చెట్లను కూల్చివేయడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# కరీంనగర్ వార్త

## కమలాపూర్ లో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు..

<u>కమలాపూర్: ప్రభాతవార్త.</u>

కమలాపూర్ లోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకల్లో భాగంగా నిర్వహించిన పంచాంగ శ్రవణం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్, వార్డు సభ్యులు ఆవునూరి తిరుపతి, రామ్ శెట్టి రాజయ్య,



ఆలయ పూజారులు సత్యనారాయణ చార్యులు, రాఘవ చార్యులు, సీనియర్ నాయకులు మార్క అశోక్, తుమ్మ శోభన్, పిల్లి సతీష్, బైరి రాజేష్, తుమ్మ రాజేష్, చేనుమల్ల రంజిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్, మాట్లాడుతూ, ఉగాది పండుగ సందర్భంగా మనం కొత్త సంవత్సరంలో అడుగుపెడుతున్నామని, ఈ సంవత్సరం మనందరికీ సుఖ సంతోషాలు, శ్రేయస్సు, ఆరోగ్యం కలగాలని కోశారు. అలాగే ఆలయ పూజారులు సత్యనారాయణ చార్యులు, రాఘవ చార్యులు ఉగాది పండుగ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు మార్క అశోక్, తుమ్మ శోభన్, పిల్లి సతీష్, బైరి రాజేష్, తుమ్మ రాజేష్, చేనుమల్ల రంజిత్ గ్రామ ప్రజలందరికలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు ఉగాది పండుగను సందర్భంగా కొత్త సంవత్సరంలో అడుగుపెడుతున్నామని, ఈ సంవత్సరం మనందరికీ సుఖ సంతోషాలు, శ్రేయస్సు, ఆరోగ్యం కలగాలని కోరారు

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌పై అసత్య ఆరోపణలు మానుకోవాలి

### జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్

<u>చందుర్తి ప్రభాతవార్త;;;</u>

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌పై బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలను మానుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గసికంటి ప్రభాకర్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. రాజకీయ లబ్ధి కోసం అనునిత్యం ప్రజల్లో ఉండే ప్రజా నాయకుడి వ్యక్తిత్వాన్ని కించపరచడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఆది శ్రీనివాస్ ధరించే వాచ్ విలువ కోటి రూపాయలంటూ జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని, ఇది పూర్తిగా ఫేక్ న్యూస్ అన్నారు.

ఈ అసత్య ప్రచారాల వెనుక కేటీఆర్ హస్తం ఉందని ఆరోపించారు. ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుండి ఎదిగిన బీసీ నాయకుడి ఎదుగుదలను చూసి ఓర్వలేకనే ఇటువంటి కుట్రలకు పాల్పడుతున్నారన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు వార్తలను ప్రసారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు .నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడిపై బురదజల్లడం దురదృష్టకరమని, రాజకీయాల్లో నిర్మాణాత్మక విమర్శలు ఉండాలి కానీ చిల్లర ఆరోపణలు సరి కాదన్నారు, రానున్న రోజుల్లో ప్రజలు టిఆర్ఎస్ కు ప్రజలు గట్టి బుద్ధి చెప్తారన్నారు.



## భక్తిశ్రద్ధలతో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు.....

### ఆలయాల్లో పంచాంగ శ్రవణం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఆలయాల్లో అర్చకులు పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించారు. ఆలయాల్లో ప్రజలు పంచాంగ శ్రవణ కార్యక్రమం వీక్షి ంచారు. ప్రజలు వారి వారి రాశి ఫలాలను అర్చకులను అడిగి తెలుసుకున్నారు. జమ్మికుంట పట్టణంలోని శ్రీవిశ్వేశ్వర స్వామి(బొమ్మల గుడి) ఆలయంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ స్వామివారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, ఉగాది పండుగ సందర్భంగా మనం కొత్త సంవత్సరంలో అడుగుపెడుతున్నామని, ఈ సంవత్సరం మనందరికీ సుఖ సంతోషాలు, శ్రేయస్సు, ఆరోగ్యం కలగాలని కోరారు. ప్రజలకు తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆలయ అర్చకులు ఉగాది పండుగ ప్రాముఖ్యతను వివరించారు.



## పాత్రికేయుల నిరసన...

వీణ వంక,ప్రభాత వార్త:

వీణ వంక మండలము రెడ్డి పల్లి గ్రామ ప్రధాన రహదారి పై బుధవారం రాత్రి వీణ వంక పోలీస్ లు డ్రంక్ !! డ్రైవ్ నిర్వహిస్తున్న



క్రమములో ఓ కారు ను అదుపులో తీసుకొన్న సం ఘటనను ఓ మండల పాత్రికే యుడు సెల్ ఫోన్ లో బందించ డాన్ని గమని ంచిన పోలీస్ లు ఫోన్ లాక్కొని ఛాయాచిత్రాలను తొలగించడంతో అతని పై జులుం ప్రదర్శించ డాన్నీ జిల్లా ఐ జె యు ఆదేశానుసారం గురువారం మండల కేంద్రంలో పాత్రికేయులు నిరసనకు దిగారు. ఈ కార్య క్రమంలో పాత్రికేయులు మండల అధ్యక్షుడు సతీష్,ప్రధాన కార్యదర్శి శంకర్,తో పాటు పాత్రికేయులు పాల్గొన్నారు.

## కానిపర్తి గ్రామంలో నూతన గ్రంథాలయం ప్రారంభం..

కమలాపూర్: ప్రభాతవార్త.

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని కానిపర్తి గ్రామంలో స్నేహ సేవ ఫౌండేషన్ సహకారంతో చైతన్య గ్రంథాలయాన్ని సర్పంచ్ కోడిగుడి చేరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోడిగుడి చేరాలు మాట్లాడుతూ, మన గ్రామంలోని యువతకు, విద్యార్థులకు ఈ గ్రంథాలయం ఉపయోగపడుతుందని అన్నారు. స్నేహ సేవా ఫౌండేషన్ అధినేత మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి (యూఎఈ) తన ఊరిలో గ్రంథాలయం ఉండాలన్న సంకల్పంతో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని, వారికి వారి కుటుంబసభ్యులకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహ సేవా ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు తొగరి హనుమయ్య, ప్రధాన కార్యదర్శి నరెడ్ల సీతారాంరెడ్డి, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ జనగాని సుమన్, ఉప సర్పంచ్ జనగాని చారి బాబు, మాజీ సర్పంచ్ ఇంద్రసేన, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనగాని శివ కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ కన్నబోయిన అశోక్, వార్డు మెంబర్లు, గౌడ సంఘం పెద్దమనుషులు, యాదవ సంఘం పెద్దమనుషులు, పండితులు, మహిళా



సంఘం సభ్యులు పాల్గొన్నారు. "గ్రంథాలయం మన గ్రామానికి ఆలయం, విజ్ఞాన కేంద్రం. ఇది మన గ్రామ ప్రజలకు విజ్ఞానాన్ని, స్ఫూర్తిని అందిస్తుంది" అని సర్పంచ్ కోడిగుడి చేరాలు పేర్కొన్నారు.

## హుజూరాబాద్ వార్త



## ఆరెకుల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక..

కమలాపూర్: ప్రభాతవార్త.

కమలాపూర్ మండలం పంగిడిపల్లి గ్రామంలో, పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా ఆరెకుల నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. పంగిడిపల్లి ఆరె కుల పెద్ద బాలపురి కనక రత్నం, మండల ప్రెసిడెంట్ కదం



రాములు, మాజీ జెడ్పిటిసి వలిగే సాంబారావు, సిందే చంద్రరావు, కుల బాంధవుల సమక్షంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశంలో ఆరె కుల నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఇట్టి నూతన కార్యవర్గ అధ్యక్షులు అంబిరె సాంబయ్య, ఉపాధ్యక్షుడు డి శ్రీనివాస్, క్యాషియర్ చేలికే రాజేష్, ప్రధాన కార్యదర్శి పుస్కూరి రాంబాబు, ప్రచార కార్యదర్శి యుగంధర్, ముఖ్య సలహాదారులు అంజయ్య, కమలహాసన్, డైరెక్టర్ లు, శ్రీనివాస్, రాజేష్, కృష్ణ, సుధాకర్, దేవా రావు, సాంబయ్య, తిరుమల్, శ్యామ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సాంబయ్య మాట్లాడుతూ తనను అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకుగాను సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపాడు. కులాన్ని అభివృద్ధి పరచడంలో అందరూ అందరి సహకారంతో పని చేస్తానని తెలిపాడు. కుల సంఘం లక్ష్యాలను సాధించడానికి కుల సభ్యులందరి సహాయంతో పని చేస్తానని తెలిపాడు. ఇట్టి కార్యక్రమంలో కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో పంచాంగ శ్రవణం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలన సుభిక్షం..

### సంపూర్ణ వర్షాలు.. ప్రజల ఆరోగ్యం మేలుగా ఉంటుంది.. పండితులు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

ఈ సంవత్సరం ఉగాది పండుగ గురువారం శ్రీపరాభవనామ సంవత్సరం పేరుతో 60తెలుగు సంవత్సరాలలో 40వ సంవత్సరంగా రావడంతో అన్ని వర్గాల ప్రజలు పరాభవం అంటే.. అపజయం.. అనార్థాలు జరుగుతాయని బీతిల్లిపోయారు. పరా అనగా.. తల్లి పార్వతిదేవి.. భవ అనగా.. ఈశ్వరుడు శివపార్వతుల నామంతో ఉచ్చరిస్తున్న శ్రీపరాభవ నామ సంవత్సరం సప్రవర్తనతో.. ధర్మంతో నీతి వంతంగా జీవించేవారికి అన్ని విజయాలేనని.. వేద పండితులు జమ్మికుంట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం, శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం, శివాలయం, సీతరామచంద్రస్వామి ఆలయం, అబాది జమ్మికుంటలోని మహాదేవుని ఆలయం, ఇల్లందకుంట అపరబద్రాద్రి సీతరామ చంద్రస్వామి ఆలయం, వావిలాల సీతరామ చంద్రస్వామి ఆలయాలలో వేదపండితులు శ్రీ గుడవర్తి శ్రీనివాస్‌శర్మ, శ్రీ డింగరి హరికృష్ణమాచార్యులు, డింగరి వంశీధరచార్యులు, ఉదయమర్రి కృష్ణమూర్తి శర్మలు పంచాంగశ్రవణంలో వెల్లడించారు. గురువారానికి అదిపతి గురువు(బృహస్పతి) రాజు కావడంతో గత సంవత్సరానికంటే ఈ సంవత్సరం అన్ని రంగాలలో ఆశించిన శుభఫలితాలు ఉంటాయని పంచాంగ శ్రవణంలో జ్యోతిష్కులు వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమర్థవంతంగా పాలన కొనసాగించి, శత్రుదేశాల నుండి దేశ ప్రజలకు రక్షణ కల్పిస్తారని అన్నారు. సంపూర్ణ వర్షాపాతం ఈ సంవత్సరం సకాలంలో కురియడం వల్ల పసుపు రంగు ధాన్యాలు అధిక శాతం పంటలు పండి, దేశ ప్రజలు, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా, సుఖ శాంతులతో వర్థిలుతారని పండితులు వెల్లడించారు. అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో పరిపాలన చేసే నేతలు వారిలో వారే అభద్రతతో రోజులు గడుపుతారని, వారి అధికారాలకు డోకలేదని వెల్లడించారు. ఈ సంవత్సరం దేశంలో మంచి శుభముహూర్తాలు దాదాపు సంవత్సరం పొడవున ఉన్నాయని, పురుషసంతానం 17శాతం వృద్ధి చెందుతుందని, కేవలం 6శాతం స్త్రీ సంతానం ఉంటుందని దీనిపై పాలకులు దృష్టిసారించి, మహిళ అభివృద్దికి వారి సంక్షేమానికి ప్రత్యేకమైన బాటలు వేయాలని పండితులు అభిప్రాయం వ్యక్తం చేసారు. రానున్న కాలంలో బంగారం, వెండి, ముత్యాలు, పగడాల ధరలు పెరుగుతాయని, రసజ్ఞుడు సూర్యుడు కావడంతో నూనెలు సంబంధిత పదార్థాల ధరలు తగ్గుతాయన్నారు. అనంతరం ఆయా రాశుల కందాయఫలాలను బ్రాహ్మణులు పంచాంగ శ్రవణంలో పాల్గొన్న భక్తులకు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్‌కుమార్ (దిలీప్), అయ్యప్ప దేవాలయ ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి, ముక్క జితేందర్ గురుస్వామి, మామిడాల మనోహర్ గురుస్వామి, కరీంనగర్ జిల్లా రైస్ మిల్లర్ల సంఘం మాజీ అధ్యక్షులు బచ్చు భాస్కర్, ప్రముఖ వ్యాపారులు ముక్క శివకుమార్, గర్రెపెల్లి రాజమౌళి, బచ్చు వీరలింగం, పుల్లూరి ప్రభాకర్‌రావు, సాయిమాత రవీందర్, యాంసాని సురేష్, దండ ఎల్లారెడ్డి గురుస్వామి, ఒల్లాల జగదీశ్వర్ గురుస్వామి, సహార శ్రీనివాస్ గురుస్వామి, మురళి గురుస్వామి, మయుర శ్రీనివాస్ గురుస్వామి, అశోక్ గురుస్వామి, వేణుగురుస్వామి, ప్రశాష్‌రెడ్డి, శరణ్య శ్రీనివాస్ గురుస్వామిలతో పాటు వందలాది భక్తులు పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు. ఉగాది పర్వదినం సందర్భంగా హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట పట్టణాలలో ఉన్న ఆలయాలను సర్వంగా సుందరంగా సప్తవర్ణాల పుష్పాలతో, మామిడి తోరణాలతో దేదివ్యమానంగా అలంకరించారు. ఎక్కడ చూసిన ఉదయం 4గంటల నుండి రాత్రి 9గంటల వరకు ఆలయాలలో కొత్త సంవత్సరం కావడంతో భగవంతుని ఆశీస్సులకు ప్రజలు తండోపతండాలుగా ఆలయాలకు తరలివచ్చారు.



## రజనీకాంత్ ఆధ్వర్యంలో సామూహిక జన్మదిన వేడుకలు..

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త :

ఉగాది పండుగ పురస్కరించుకొని సామజిక కార్యకర్త అంబాల రజనీకాంత్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణ పరిధి కొత్తపెల్లిలోని స్పందన అనాథ శరణాలయంలోని పిల్లలందరికి ప్రతి ఏడాది లాగే ఈ సంవత్సరం కూడా పిల్లలందరికి కలిపి కేక్ కట్ చేసి సామూహిక జన్మదిన వేడుకలు జరిపించి మరియు ఉగాది వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త అంబాల రజనీకాంత్ మాట్లాడుతూ ఉగాది పర్వదిరాన తెలుగు సంవత్సరం రోజు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా తన మిత్రులతో కలిసి స్పందన పిల్లలందరికీ సామూహిక జన్మదిన వేడుకలు జరపడం మరియు ఉగాది వేడుకలు పచ్చడి తాగి బొక్షాలు తిని వారితో గడపడం చాలా సంతోషంగా ఉందని వ్యక్తం చేయడం జరిగింది. అంతేకాకుండా ఈ తెలుగు నూతన సంవత్సరం అందరికీ ఆయురారోగ్యాలను మరియు సుఖశాంతులను కలుగజేయాలని రైతన్నలకు పాడిపంటలు పుష్కలంగా పండాలని కొత్త సంవత్సరంలో ప్రజలు కోరుకున్న కోరికలు నెరవేరి సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో వోల్లాల శ్రీకాంత్ మేడగొని భరత్ మిడిదొడ్డి సాయిరాం కళ్ళపెల్లి రాకేష్, తాళ్ల పెల్లి రాకేష్,అభి లతో పాటు పలువురు పాల్గొన్నారు.



# నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలి

## ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆకాంక్షించారు. గురువారం శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పంచాంగ శ్రవణ పఠన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ నూతన సంవత్సరంలో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరారు. అనంతరం పోలీస్ అధికారులకు, కౌన్సిలర్లకు, సర్పంచ్‌లకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు ఉగాది పచ్చడిని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, ఏసీపి గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్, సర్పంచులు, అర్చకులు కొండపాక శ్రీనివాస చార్యులు, శివ, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అధికారుల నిర్లక్ష్యం... కార్మికులకు జీతాలు ఎక్కడ?

### స్టాంప్ డ్యూటీ నిధుల దుర్వినియోగంపై ఆగ్రహం

### 125 మందికి జీతాలు బకాయి...

### పండుగ పూట ఇబ్బందులు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నగరపాలక సంస్థలో కార్మికుల జీతాల చెల్లింపులో తీవ్ర నిర్లక్ష్యం చోటుచేసుకుందని సిపిఐ కార్పొరేటర్ మార్కపురి సూర్య మండిపడ్డారు. అధికారుల నిర్లక్ష్యంతో 125 మంది కార్మికులకు ఇప్పటివరకు జీతాలు అందలేదని విమర్శించారు. అధికారుల అవసరాల కోసం కార్మికుల కడుపు కొడతారా అంటూ తీవ్రంగా ప్రశ్నించారు. స్టాంప్ డ్యూటీ నిధులను డిపాజిట్‌గా ఉంచకపోవడం వల్లే కార్పొరేషన్ ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చినా అధికారులు వాటిని పట్టించుకోలేదని అన్నారు. గత ఏడాది విడుదలైన 16 కోట్ల రూపాయల నిధులను సక్రమంగా వినియోగించకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల కోసం కనీసం ఆరు నెలల నిధులను నిల్వ ఉంచాల్సి ఉన్నప్పటికీ, అభివృద్ధి పనుల పేరుతో వాటిని ఖర్చు చేసినట్లు నివేదికలు పంపడం దురుద్దేశానికి నిదర్శనమని విమర్శించారు. దీంతో సుమారు 550 మంది కార్మికుల్లో కొంతమందికి ఇప్పటికీ జీతాలు అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. జీతాలు ఆలస్యమవడంతో కార్మిక కుటుంబాలు ఆర్థికంగా కుదేలవుతున్నాయని, బ్యాంకు రుణాలు, వడ్డీల భారంతో ఇబ్బందులు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. చిన్న అవసరాల కోసం తీసుకున్న రుణాలకే అధిక వడ్డీలు పడుతూ కుటుంబాలపై భారమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. టెండర్ల పేరుతో కొందరు అధికారులు, నాయకులు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపిస్తూ, దీనిపై త్వరలో విజిలెన్స్ విభాగానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కార్పొరేషన్‌లో జరుగుతున్న అక్రమాలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్, మేయర్ వెంటనే స్పందించి కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మంచినీరు అందించడమే లక్ష్యం

### సర్పంచ్ నర్ల కనకమ్మ పోశాలు



**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మంచినీరు అందించడమే లక్ష్యమని సర్పంచ్ నర్ల కనకమ్మ పోశాలు అన్నారు. గురువారం పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామ ప్రజలకు ఉగాది కానుకగా ప్రతి ఇంటికి మంచినీరు అందించే దిశగా ముందడుగు వేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్ల కనకమ్మ పోశాలు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మంచినీరు రాని ఇండ్లకు సైతం నీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామానికి నీరు అందించే మంచినీటి పైప్ లైన్లకు గేటు వాల్వు అమర్చడం జరిగిందని, దీని ద్వారా గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మంచినీరు అందుతుందని పేర్కొన్నారు. ఉగాది పర్వదినం సందర్భంగా గ్రామస్థులకు ఈ సౌకర్యం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పర్స లక్ష్మి శంకర్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉగాది వేడుకల్లో ..ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

**ఎన్టీపీసీ, ప్రభాతవార్త:** ఎన్టీపీసీ జ్యోతిక క్లబ్‌లో గురువారం ఉగాది పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎన్టీపీసీ రామగుండం తెలంగాణ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ఉగాది పండుగ ప్రాముఖ్యతను వివరించి, కొత్త సంవత్సరం అందరికీ ఆనందం, ఆరోగ్యం, విజయాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. ఉద్యోగులు, కుటుంబ సభ్యులు కలిసి ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని పండుగను ఆనందంగా జరుపుకున్నారు. వేడుకల్లో ఉగాది పచ్చడి పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. సంస్థ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.



# సుల్తానాబాద్ మండలంలో ఘనంగా ఉగాది వేడుకలు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



మండల వ్యాప్తంగా ఉగాది పర్వదినాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని శివాలయం, వేణుగోపాల స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితులు వేద మంత్రోచ్చారణల మధ్య ఉగాది పచ్చడి ప్రసాదాన్ని పంపిణీ చేశారు. మంచరామి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మి ఆధ్వర్యంలో ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పండితులు కొత్త సంవత్సరానికి సంబంధించిన శుభ ముహూర్తాలు, గ్రహస్థితులు, వర్షపాతం పరిస్థితులు, పంటల దిగుబడులు వంటి అంశాలను వివరంగా తెలియజేశారు. ముఖ్యంగా రైతులకు ఈ ఏడాది పంటల సాగు విధానాలపై సూచనలు అందించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై పంచాంగ శ్రవణాన్ని ఆసక్తిగా విన్నారు. అనంతరం ఒకరికి ఒకరు ఉగాది శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందంగా వేడుకలను జరుపుకున్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో షాప్ దగ్ధం



**ఓదెల, ప్రభాతవార్త:** ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో గురువారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో కార్పెంటర్ షాపు పూర్తిగా కాలిపోయింది పుప్పాల రమేష్ అనే వ్యక్తి ఈ షాపులో వడ్రంగి కార్పెంటర్ పని చేస్తూ తన జీవితం కొనసాగిస్తున్నారు ఈ షాపులో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో ఫర్నిచర్ టేకు కర్రలు యంత్రాలు విలువైన కిటికీలు తలుపులు, ఖాళీ బూడిదయ్యాయి ఈ ప్రమాదంలో సుమారు 8 లక్షల నష్టం వాటిల్లినట్టు బాధితుడు కన్నీటి పర్యంతమయ్యారు ప్రభుత్వం తాను ఆదుకోవాలని కోరారు

# పెద్దపల్లి వార్త

## ఆర్జీ1 కార్యాలయంలో ఉగాది వేడుకలు

గోదావరిఖని ,ప్రభాతవార్త:



రామగుండం ఏరియా1 కార్యాలయంలో తెలుగు సంవత్సర శ్రీ పరాభవ నామ ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జియం లలిత్ కుమార్ సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, అధికారులు, పర్యవేక్షకులు, సంఘ ప్రతినిధులు, పట్టణ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్యాలయ సిబ్బందికి ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్త సంవత్సరంలో అందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. వసంత ఋతువులో వచ్చే ఉగాది పండుగ మార్పుకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ కొత్త ఆలోచనలు స్వీకరించి ముందుకు సాగాలని సూచించారు. అలాగే సంస్థ అధినేత డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి ఉగాది సందేశాన్ని ఉద్యోగులకు చేరవేశారు. కార్యక్రమంలో ప్రాంతీయ నాణ్యత విభాగం అధికారి సుజోయ్ మజుందార్, నాణ్యత విభాగం ఉపాధికారి నాగేశ్వర్ రావు, ఏజెంట్ చిలుక శ్రీనివాస్, సిబ్బంది విభాగం అధికారి రవీందర్ రెడ్డి, సంఘ ప్రతినిధి క్రాంతి కుమార్, సంఘ నాయకుడు ఇజ్జగిరి రాజు, ఆర్థిక విభాగం ఉపాధికారి ధనలక్ష్మి బాయి తదితరులు పాల్గొన్నారు.

## రామగుండంలో ఉగాది పచ్చడి పంపిణీ

గోదావరిఖని ,ప్రభాతవార్త:



ఉగాది పండుగ సందర్భంగా రామగుండంలోని బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ చౌరస్తాలో ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పండుగ సాంప్రదాయాలను ప్రజల్లో కొనసాగించడం ఎంతో అవసరమని, ఉగాది పచ్చడి జీవితం లోని షడ్రుచులను సూచిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఆముల నారాయణ, కార్పొరేటర్లు మేకల సమ్మయ్య యాదవ్, అబ్బాస్ యాదవ్, సీనియర్ నాయకులు అచ్చ వేణు, కోడి రామకృష్ణ, కిరణ్ జి, పాలడుగుల కనకరాజు, కర్రవుల రామరాజు, బుర్రి వెంకటేష్, దండే రవి, చింటూ, శ్రావణ్, కట్టుకు ప్రవీణ్, పవన్, మాజీ కార్పొరేటర్ కృష్ణవేణి, నాయకురాలు గుర్రం పద్మ తదితరులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉగాది సందర్భంగా సేవా కార్యక్రమం

ఎన్టీపీసీ, ప్రభాతవార్త:

రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ 22వ డివిజన్ పరిధిలోని ఎఫ్‌సీఐ ఎలక్కలపల్లి గేట్ సమీపంలో కాంపల్లి లక్ష్మీప్రసన్న రఘున్న ఆధ్వర్యంలో కేఆర్ టీం సభ్యులు సేవా కార్యక్రమం నిర్వహించారు. డివిజన్‌కు చెందిన ఒంటరి మహిళ చంద్రకళకు 25 కిలోల బియ్యం తో పాటు రూ.1000 నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేఆర్ టీం సభ్యులు సందీప్, ప్రవీణ్, సురేష్, నవీన్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం డివిజన్ సభ్యులతో కలిసి ఉగాది సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేసిన షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని స్వీకరించారు. ఈ సందర్భంగా సభ్యులందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, కొత్త సంవత్సరం అందరికీ ఆయురారోగ్యాలతో, ఆనందాలతో నిండాలని ఆకాంక్షించారు.



## కొండగట్టు ఈవో కుశుభాకాంక్షలు తెలిపిన ముత్యంపేట సర్పంచ్

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలం ముత్యంపేట గ్రామ పరిధిలోని కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ఈవోగా బాధ్యతలు చేపట్టిన ఆంజన రెడ్డిని గురువారం ముత్యంపేట సర్పంచ్ దారం ఆదిరెడ్డి, ఉప సర్పంచ్ ముత్యం రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్స ఉగాదితో పాటు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు, కొండగట్టు ఆలయంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందని, ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పన వంటి అంశాలను ఈ సందర్భంగా వారు ఈ వో తో చర్చించారు,

## మల్యాల లో పరాభవ నామ సంవత్సర వేడుకలు

మల్యాల/ ప్రభాతవార్త



పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు మల్యాల మండలంలో ఘనంగా జరిగాయి, మండల కేంద్రంలోని భక్త మార్కండేయ ఆలయంలో శ్రీ స్వామి వాళ్లకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు, అనంతరం ఉగాది పచ్చళ్ళ పంపిణీ కార్యక్రమం ఘనంగా చేపట్టారు, అంతేకాకుండా సాయంత్రం ఆలయంలో ఈ సంవత్సర ఫలితాలను వివరిస్తూ ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణాన్ని నిర్వహించారు, అలాగే ముత్యాల పోచమ్మ ఆలయంలో కూడా పంచాంగ శ్రవణం నిర్వహించారు, అనేకమంది భక్తులు పాల్గొన్నారు,

## వీధి కుక్కల దాడిలో వృద్ధురాలికి గాయాలు

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల పట్టణంలో ఒకవైపు కోతులతో పాటు వీధి కుక్కల బెడద తీవ్రమైంది, కోతులు, కుక్కలు ప్రజలపై దాడులకు పాల్పడుతున్నాయి, గురువారం ఆరవ వార్డుకు చెందిన ఆగంతం లక్షి ్మ(70) అనే వృద్ధురాలు ఇంట్లోకి నడుచుకుంటూ వెళ్తుండగా, అక్కడే ఉన్న కుక్కల గుంపు ఒక్కసారిగా ఆమెపై దాడికి పాల్పడ్డాయి, ఈ సంఘటనలో ఓ కుక్క ఆమె కుడి చేతికి తీవ్ర గాయపరిచింది, దీంతో ఆమెను స్థానిక ఆరోగ్య కేంద్రంలో తరలించగా, గాయం ఎక్కువ ఉన్నందున మెరుగైన చికిత్సకు జగిత్యాల ఆస్పత్రికి తరలించారు, కోతులు , కుక్కల నివారణకు గ్రామపంచాయతీ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు,

## చొప్పదండి ఎమ్మెల్యే సత్యంను కలిసిన కొండగట్టు ఈవో

మల్యాల/ ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయం పూర్తిస్థాయి ఈవో గా నియమితులైన ఎస్, అంజనారెడ్డి గురువారం కొండగట్టులో బాధ్యతలు స్వీకరించిన అనంతరం కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు,ఆయన వెంట కొండగట్టు ఆలయ సూపరిండెంట్ సునీల్ పాల్గొన్నారు,



## ఆలయాలలో పంచాంగ శ్రవణాలు

చొప్పదండి ప్రభాతవార్త:



ఉగాది సందర్భంగా పట్టణంలోని పలు ఆలయాలలో పంచాంగ శ్రవణాలను వేద పండితులు నిర్వహించారు ఈ మేరకు పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయము శివకేశవ ఆలయము సాయిబాబా ఆలయము శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయము భక్త మార్కండేయ ఆలయము భక్త ఆంజనేయ ఆలయాలలో పండితులు భక్తులకు పంచాంగ శ్రవణాలను వినిపించారు వారి ఫలాలను బట్టి ఆర్థిక స్థితిగతులను మానసిక పరిస్థితులను వ్యవసాయ పరిస్థితులను వారికి వివరించారు

## మహిళల ఆర్థిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలో స్వశక్తి మహిళా సంఘాల నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేసి ఆయన మాట్లాడారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళికలను సిద్ధం చేశారని అన్నారు మహిళా సంఘాల ద్వారా రుణాలను అందించి వారి ఆర్థిక పురాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు మహిళలందరూ చైతన్యవంతం కావాలని సూచించారు మహిళలకు ప్రభుత్వం అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నామని వారిని గౌరవించుకుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, రుక్మాపూర్ సర్పంచ్ కర్రె ప్రేమలత శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నీజానాపురం చందు,జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షులు రాజేశం, రుక్మాపూర్ ఉపసర్పంచ్ శ్రీనివాస్ మున్సిపల్ కౌన్సిలర్లు, స్వశక్తి సంఘం మహిళలు, వివిధ గ్రామాల సర్పంచులు,మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థినిని అభినందించిన ఎమ్మెల్యే మేడిపల్లి

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని శ్రీ పియం జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతిలో ప్రవేశం పొందిన విద్యార్థిని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభినందించారు ఈ మేరకు డిసెంబర్ నెలలో నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్షలో పూరెళ్ల సహస్ర ఆరవ తరగతిలో ప్రవేశానికి అర్హత సాధించింది. ఈ సందర్బంగా విద్యార్థినిని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పూల బుకేతో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థికి ఎల్లవేళల అవసరమైన మెళకువలు నేర్పిన ఉపాధ్యాయులు పొన్నాల మహేందర్ , పిట్టల శ్రీనివాస్ ల ను ప్రత్యేకంగా అభినందించారు.



# చొప్పదండి వార్త



## కొండగట్టు అంజన్న ఆలయంలో పంచాంగ శ్రవణం

### పాల్గొన్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల /ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో తెలుగు సంవత్సరాది పరాభవనామ సంవత్సర ఉగాది సందర్భంగా గురువారం ఆలయంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణాన్ని నిర్వహించారు, ఈ సంవత్సరంలో ప్రజలకు , ప్రజా ప్రతినిధులకు కలిగే శుభాలను రాశులవారీగా ఫలితాలను అర్చకులు వివరించారు, ఉగాది పచ్చళ్లను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నూతన సంవత్సర పంచాంగాలను ఆలయ అర్చకులకు పంపిణీ చేశారు , ఈ సందర్భంగా అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదలను అందజేశారు,

## అంజన్న సేవలో కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే సత్యం

మల్యాల /ప్రభాతవార్త



తెలుగు సంవత్సరాది ఉగాది సందర్భంగా గురువారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వచనాలను అందజేశారు, పలువురు మండల కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు పాల్గొన్నారు,

## కొండగట్టు ప్రముఖ వ్యాపారి చిరంజీవి గౌడ్ ను సన్మానించిన ఎమ్మెల్యే

మల్యాల /ప్రభాతవార్త

తన తండ్రి సుధ గోని నారాయణ జ్ఞాపకార్థం ఆయన కుమారుడైన కొండగట్టు ప్రముఖ వ్యాపారి సుధ గోని చిరంజీవి గౌడ్ ముత్యంపేట ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించేందుకు గా ను తన సొంత ఖర్చులతో టాటా ఏసీ వాహనాన్ని సమకూర్చుతానని ప్రకటించడంతో విషయం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గురువారం వ్యాపారి చిరంజీవి గౌడ్ ను సన్మానించారు,



# వేములవాడ వార్త

## చిన్నారుల అభివృద్ధిలో అంగన్‌వాడీ కేంద్రాల పాత్ర కీలకం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త:





చిన్నారుల అభివృద్ధిలో అంగన్‌వాడీ కేంద్రాల పాత్ర కీలకమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం వేములవాడ అర్బన్ మండలంలోని శభాష్‌పల్లి గ్రామంలో 12లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంగన్‌వాడీ భవనానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల శారీరక, మానసిక అభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు ఎంతో అవసరమని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందించే కేంద్రాలుగా ఇవి కీలకమని వివరించారు. కొత్త భవన నిర్మాణంతో పిల్లలకు సురక్షిత వాతావరణం, మెరుగైన సదుపాయాలు లభిస్తాయని చెప్పారు. అనంతరం అదే గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపి నూతన వస్త్రాలను అందజేశారు. పేదలకు గృహ వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులున్నారు.

## ఘనంగా పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలంలో పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి, తెలుగు సంవత్సరాది ఉగాదిని పురస్కరించుకుని మండలంలో బండపల్లి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, మల్యాల వెంకటేశ్వర స్వామి, మూడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి, ఎన్గల్ శివాలయం, లింగంపేట సీతారామచంద్ర స్వామి ఆలయం, చందుర్తి సాయిబాబా ఆలయం భక్తులతో కిటకిటలాడింది, ఉగాది కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని భక్తులు వేకవజామునే ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు, అలాగే గ్రామాలలో హనుమాన్ ఆలయాల్లో అర్చకులు పంచాంగ శ్రవణాన్ని వినిపించారు, కొత్త సంవత్సరంలో వర్షాలకు కురిసి పాడిపంటలు పండాలని వేడుకున్నారు, గ్రామాలలో జరిగిన పంచాంగ శ్రవణంలో గ్రామ సర్పంచులతోపాటు పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు. కొన్ని గ్రామాలలో ఉదయం పంచాంగ శ్రవణం జరగగా మరి కొన్ని గ్రామాలలో సాయంత్రం పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. చందుర్తి మండల కేంద్రంలో శ్రీ మహాలక్ష్మి ్మ ఆలయంలో అర్చకులు పవన్ శర్మ పంచాంగ శ్రవణాన్ని వినిపించారు.

వేములవాడలో వైభవంగా ఏరువాక సంబరాలు

## వేములవాడలో ఘనంగా ప్రారంభమైన ఉగాది, శ్రీరామనవమి ఉత్సవాలు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఉగాది, శ్రీ రామనవమి ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. రాజన్న ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుండటంతో అర్చకులు, వేద పండితులు, ఈ పూజలను ఏకాంతంగా నిర్వహించారు. ఆలయ ఈవో రమాదేవి అర్చకులకు అవసరమైన సహకారం అందించారు. ఉదయం స్వస్తి, పుణ్యావాచనం, రుత్విక్ వరణంతో కార్యక్రమాలు ప్రారంభం కాగా, అనంతరం శ్రీ లక్ష్మిగణపతి స్వామికి అభిషేకం నిర్వహించారు. శ్రీ రాజరాజేశ్వర స్వామికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి ఉపచార పూజలు జరిగాయి. శ్రీ సీతారామచంద్ర స్వామికి పంచోపనిషత్ విధానంలో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ రామనవ రాత్రి ఉత్సవాల సందర్భంగా 9 రోజుల పాటు ప్రతి రోజూ రామాయణ పురాణ పారాయణం, ప్రవచనాలు నిర్వహించబడుతాయని ఆలయ ఈవో రమాదేవి వివరించారు. భీమేశ్వరాలయం పక్కన ఉన్న శంకరమఠంలో ప్రతి రోజూ సాయంత్రం 4గంటలకు రామాయణ ప్రవచన కార్యక్రమం జరుగుతుందని, ఈ పూజా కార్యక్రమాలను అర్చకులు, వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారని తెలిపారు.

## కొనరావుపేటలో ఘనంగా ఉగాది ఉత్సవాలు

ప్రభాతవార్త కోనరావుపేట:



కొనరావుపేట మండలంలో పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి, తెలుగు సంవత్సరాది ఉగాదిని పురస్కరించుకుని మండలంలో మల్కపేట రామ ఆలయం మామిడిపల్లి కోదండ రామస్వామి ఆలయం కిటకిటలాడింది, ఉగాది కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని భక్తులు వేకవజామునే ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు, అలాగే గ్రామాలలో హనుమాన్ ఆలయాల్లో అర్చకులు పంచాంగ శ్రవణాన్ని వినిపించారు, కొత్త సంవత్సరంలో వర్షాలకు కురిసి పాడిపంటలు పండాలనివేడుకున్నారు గ్రామాలలో జరిగిన పంచాంగ శ్రవణంలో గ్రామసర్పంచులతోపాటు పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు అర్చకులు భరత్ శర్మ పంచాంగ శ్రవణాన్ని వినిపించారు

## ఘనంగా పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు

రుద్రంగి ప్రభాత వార్త :



రుద్రంగి మండల కేంద్రంలో గల హనుమాన్ దేవాలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పంచాంగ శ్రవణం వేద పండితుల చే నిర్వహించారు. ఇట్టి పంచాంగ శ్రవణం గ్రామ సర్పంచ్ గండి నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామ ప్రజలందరికీ ఉగాది నూతన తెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరం ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో పాడి పంటలతో ఉండాలని ఆ భగవంతున్ని వేడుకున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, హనుమాన్ ఆలయ చైర్మన్ మాజీ జడ్పిటిసి గట్ల మీనయ్య,డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, శ్రీ బుగ్గ రాజరాజేశ్వర చైర్మన్ పల్లికొండ రెడ్డి,మాజీ ఆలయ చైర్మన్ కొమ్మిరె శంకర్, మాజీ సర్పంచ్ మాడిశెట్టి ఆనందం,తర్రే మనోహర్,తర్రె లింగం,వార్డు సభ్యులు పూదరి మహిపాల్, అంబటి శ్రీనివాస్, గంధం మనోజ్,ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతలతో కలిసి దుక్కి దున్నిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



తెలుగువారి నూతన సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలో ఏరువాక కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. పట్టణంలోని 4వ వార్డులో గల మహాలక్ష్మి ్మ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా పాల్గొని నాగలి పట్టి భూమిని దున్ని సాగు పనులను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని పేర్కొన్న ఆయన, ప్రకృతి ఆరాధనే ఏరువాక అని కొనియాడారు. ఉగాది పండగ రోజు రైతులు తమ జీవనాధారమైన పశువులను, నాగలిని పూజించి, భూమాతకు నైవేద్యం సమర్పించి తొలి దుక్కి దున్నడం ఆనవాయితీగా వస్తోందని ఆయన గుర్తుచేశారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని కోరుకుంటూ సామూహికంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు , కౌన్సిలర్లు, నాయకులు, రైతులు పాల్గొన్నారు

## రెడ్డి సంక్షేమ సంఘం పడమటివాడ అధ్యక్షుడిగా నరసారెడ్డి

రుద్రంగి ప్రభాత వార్త :

రెడ్డి సంక్షేమ సంఘం పడమటివాడ నూతన కార్యవర్గం ను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులు గా కేసిరెడ్డి నర్సా రెడ్డి,ప్రధాన కార్యదర్శి బద్దం రవీందర్ రెడ్డి,కోశాధికారి సామ మోహన్ రెడ్డి,కార్యదర్శి గా గంగం మహేష్ రెడ్డి లను ఏకగ్రీవంగా సంఘ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉగాది పర్వదిన సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని అందులో భాగంగా గురువారం సంఘ నూతన కార్యవర్గం



ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎన్నికైన అధ్యక్ష కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పరాభవ నామ సంవత్సరంలో విజయాలే వరించాలి

## -మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని ప్రభాతవార్త:
శ్రీ పరాభవ నామ నూతన తెలుగు సంవత్సరంలో ప్రజలందరికి విజయాలే వరించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆకాంక్షించారు. గురువారం ఉగాది పర్వదినం సందర్భంగా మంథని పట్టణంలోని రాజగృహాలో హిందు, ముస్లిం, క్రైస్తవ సోదరులతో ఉగాది వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దంపతులు షడ్రుచుల ఉగాది పచ్చడిని అందరికి అందజేశారు. ఆనంతరం మాజీ ఎమ్మెల్యే మధూకర్ మాట్లాడుతూ ఉగాది షడ్రుచుల పచ్చడి మాదిరిగా అన్ని కులాలు, మతాల ప్రజలకు కలిసిమెలసి జీవిస్తూ కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని ఆయన కోరారు. పరాభవ నామ సంవత్సరంలో మంథని నియోజకవర్గం ప్రజలందరికీ మంచే జరగాలని దేవుడిని కోరుకుంటున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని రైతులకు సరిపడా



సాగునీరు అంది పంటలు సంవృద్ధిగా పండేలా భగవంతుడి సాకారం అందాలన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఈ పరాభవ నామసంవత్సరంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన కోరుకున్నారు. ఈ సందర్బంగా నియోజకవర్గ ప్రజలకు తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా జిఎం కార్యాలయంలో ఉగాది వేడుకలు

రామగిరి ప్రభాతవార్త



శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినం పురస్కరంచుకుని జీ.ఎం. కార్యాలయ ఆవరణలో గురువారం ఉగాది వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత సంవత్సర తీపి, చేదు జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ నూతన సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి కుటుంబంలో సుఖ సంతోషాలు ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరారు.అంతే కాకుండా గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో అధిగమించి సంస్థ అభివృద్ధికి పాటుపడాలన్నారు.వేడుకల్లో భాగంగా ఉగాది పచ్చడిని జీ.ఎం. కార్యాలయ ఉద్యోగులందరికీ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం. రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి బి.టి.మురళీ కృష్ణ, ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, ఎస్వోటూజీఎం బండి సత్య నారాయణ, విభాగతిపతులు బి.వి.సత్య నారాయణ, రాజేంద్ర కుమార్, జనార్ధనరెడ్డి, రాజారెడ్డి, సునీల్ ప్రసాద్, శ్యామల, లతో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ ఆదివారహ స్వామి సన్నిధిలో ఉగాది ఉత్సవాలు

రామగిరి ప్రభాతవార్త:
కమాన్పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆదివారహ స్వామి క్షేత్రంలో ఉగాది ఉత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఇందులో భాగంగా పంచాంగ శ్రవణాన్ని సముద్రాలవేణుగోపాలాచార్యులు ప్రజలకు వివరించారు. ఈవో కొసనకాంతరెడ్డి , ఆలయ ప్రధాన ఆచార్యులు కలకుంట్ల వరప్రసాద్ ఆచార్యులు ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. నూతన వాహనాలకు మరియు వాహనాలకు పలువురు పూజలు చేయించుకున్నారు. స్వామివారిని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ దంపతులు, ఆర్ జి త్రీ జి ఎం సుంకర మధుసూదన్, స్థానిక సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, తదితరులు పూజల్లో పాల్గొన్నారు. భక్తుల సౌకర్యార్థం పలువురు ప్రసాద వితరణ చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్, రామగిరి ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. అలాగే గ్రామాల్లో



ఉగాది ఉత్సవాలను పండుగను ఘనంగానిర్వహించుకున్నారు తమ తమ ఇండ్లలో తీపి వంటకాలు చేసుకున్నారు. భక్తుల సౌకర్యార్థం పిరమిడ్ వారు త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయగా శివసేన సమితి ఆధ్వర్యంలో మజ్జిగను భక్తులకు అందించారు. స్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.

# రెండవ సారి కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షునిగా చొప్పరి సదానందం

ముత్తారం, ప్రభాతవార్త:



కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షునిగా మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం ఎన్నికయ్యారు. ముత్తారం మండలం కేశనపల్లి గ్రామానికి చెందిన చొప్పరి సదానందం రెండవ సారి జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నికయ్యారు. చొప్పరి సదానందం గతంలో ఆయన కేశనపల్లి సర్పంచ్‌గా, మండల జడ్పిటిసిగా పని చేశారు. కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్త స్థాయి నుంచి జిల్లా ఉపాధ్యక్షుని వరకు ఆయన ఎంతో చురుగ్గా వ్యవహరించారు. తన నియామకానికి సహకరించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు, ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు, జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ఎన్నిక పట్ల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీగా తోట చంద్రయ్య

రామగిరి ప్రభాతవార్త



పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ గా రామగిరి మండల కేంద్రానికి చెందిన తోట చంద్రయ్య ను నియమించారు. ఈ మేరకు గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ దుద్దిళ్ల శ్రీను బాబుకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కు తోట చంద్రయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మంథని వార్త

## కోదండ రామాలయంలో భక్తిశ్రద్ధలతో పంచాంగ శ్రవణం

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం లక్కారం గ్రామ శ్రీ కోదండ రామాలయ ప్రాంగణంలో పరాభవ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, పంచాంగ పఠనం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సర్పంచ్ అత్తే చంద్రమోళి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పురోహితులు శ్రీనివాస చారి కొత్త ఏడాది ఆదాయ వ్యయాలను, రాజపూజ్య అవమానాలను వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. ఈ నూతన సంవత్సరం అందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షి ంచారు. ఈ వేడుకలో రమేష్, రవి, సారయ్య, మధునయ్య, కుమార్, నరేష్, శంకర్, రాజబాబు, ప్రసాద్, శ్రీనివాస్, సత్యం రెడ్డి, మల్లయ్య, రాజ్ కుమార్, సదానందం, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది వేడుకలు

### -భక్తులతో కిట కిట లాడిన దేవాలయాలు

మంథని ప్రభాతవార్త:



ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం మంథనిలో భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం పలు దేవాలయాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణం లోని శ్రీ లక్షీ ్మ నారాయణ స్వామి ఆల యంలో, మహాలక్షి ్మ దేవాలయం లో, వేద పండితులు పంచాంగ శ్రవణాలు ఆలపించారు. గోదావరి తీరంలోని శ్రీ రామాలయంలో శ్రీరామనవమి పురస్కరించుకొని వేడుకలు ప్రారంభమయ్యా యి. ఉగాది సందర్భంగా పట్టణంలోని పలు దేవాలయాలను విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేశారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా సెగ్గం రాజేష్

మంథని ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా సేగ్గం రాజేష్ ను నియమించారు. గురువారం జిల్లా అధ్యక్షులు మక్కాన్ సింగ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు కు సెగ్గం రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా ఉగాది వేడుకలు

గొల్లపల్లి , ప్రభాతవార్త:

తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదినాన్ని మండల వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు ఉదయం నుంచే నూతన వస్త్రాలు ధరించి దేవాలయాలకు వెళ్లి దైవ దర్శనం చేసుకున్నారు. ఆలయాలను మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. రైతులు ఉదయం తమ వ్యవసాయ పొలాలకు వెళ్లి ఎడ్లు నాగండ్లతో సాగు బాటు చేసి పనులు ప్రారంభించారు. మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో షడ్రుచులతో తయారుచేసిన ఉగాది పచ్చడిని సంఘ సభ్యులకు పంపిణీ చేశారు. అలాగే ప్రతి ఇంటిలోనూ కుటుంబ సభ్యులు ఉగాది పచ్చడి తయారు చేసుకుని సేవించారు. ఉగాది సందర్భంగా ప్రత్యేకంగా బూరెలు వంటి వంటకాలు తయారు చేసుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం, శ్రీ కళ్యాణ రామచంద్ర స్వామి దేవస్థానం, చిలువకోడూరులోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం, బొంకూర్ వెలుగుమట్లలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానాల ఆవరణలో



పండితులు పంచాంగ శ్రవణం చదివి వినిపించారు సంవత్సర ఫలితాలను తెలుసుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ జాతకాలను పరిశీలించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీల చైర్మన్లు దాసరి తిరుపతి గౌడ్, అనంతుల భూమయ్య, ఏళ్లాల రాంగోపాల్ రెడ్డి, గ్రామ సర్పంచులు , ఉపసర్పంచులు, వార్డు సభ్యులు , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాజారాంపల్లిలో ముస్లింలకు ఘనంగా ఇఫ్తార్ విందు

ఎండపల్లి ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ఐదు మండలాల ముస్లిం సోదరుల కోసం ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు మరియు తోఫాల పంపిణీ కార్యక్రమం విశేషంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎండపల్లి, వెల్గటూరు, పెగడపల్లి, గొల్లపల్లి, ధర్మారం మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ముగించుకున్న అనంతరం జరిగిన ఈ ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీకగా నిలిచింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రంజాన్ మాసం శాంతి, సహనం, దాతృత్వానికి సంకేతమని, మత సామరస్యాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు కలిసి అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 2000 మంది ముస్లిం సోదరులకు తోఫాలు పంపిణీ చేయడం ద్వారా పేద మరియు మధ్య తరగతి కుటుంబాలకు ఉపశమనం కలిగించారు. స్థానిక నాయకులు కూడా ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను బలోపేతం చేస్తాయని అభిప్రాయపడ్డారు. మొత్తం మీద ఈ ఇఫ్తార్ విందు ధర్మపురి నియోజకవర్గంలో మతసామరస్యానికి నిదర్శనంగా నిలిచి, ప్రజల మధ్య స్నేహభావాన్ని పెంపొందించింది. కార్యక్రమానికి ఐదు మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# చందయ్యాపల్లెలో ఘనంగా వెంకటేశ్వరా స్వామి జాతర మహోత్సవం

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం మండలం సంగయ్యపల్లె గ్రామంలో ప్రతి ఏడాది ఉగాది పండుగరోజున జరిగే శ్రీ వెంకటేశ్వరా స్వామి జాతర గురువారం ఘనంగా జరిగింది. ఉదయం స్వామివారి కళ్యాణం అత్యంత వైభవంగా ఆలయ పూజారి పేరుంబుదూరి ఆంజనేయ స్వామి శాస్త్రోక్తంగా జరిపించారు. సాయంత్రం బుగ్గారం, చిన్నాపూర్, వెల్గొండ, నేరెళ్ల, గోపులాపూర్, కల్లెడ, జగిత్యాల, ధర్మపురి, తక్కళ్లపెల్లి, సోమనపెల్లి తదితర. గ్రామాలనుండి తరలి వచ్చిన భక్తులు కొండపైకి వెళ్లి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. రాత్రి స్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు స్వామి వారి రథన్ని లాగి భక్తిని చాటుకున్నారు. వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గాదె మహేష్, మాజీ సర్పంచ్ ఎన్నం కిషన్ రెడ్డి, ఉపసర్పంచ్ మ్యాకల వెంకటేష్, జగిత్యాల మున్సిపల్ కౌన్సిలర్ బోయినిపెల్లి ప్రశాంత్ రావు, మహిళలు, భక్తులు తదితరలు పాల్గొన్నారు.

## వైభవంగా ఉగాది పండగ వేడుకలు

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి క్షేత్రంతోపాటు మండలంలో అన్ని గ్రామాల్లో ఉగాది పండుగ వేడుకల్ని వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలోని అన్ని ఆలయాల్లో వేద పండితులు, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళలో స్వామివారి ఉత్సవమూర్తులను పూలమాలలతో అలంకరించి, శేషప్ప కళావేదికపై ఆశీనులను చేశారు. తదుపరి స్వామివారికి మరోసారి పూజలు నిర్వహించారు. పరాభవ నామ సంవత్సరం సందర్భంగా ధర్మపురి కి



చెందిన ప్రముఖ జ్యోతిష్య పండితులు బుగ్గారపు రాజేంద్రప్రసాద్ నూతన పంచాంగాన్ని పఠిస్తూ, వివిధ రాశుల ఫలాల గురించి వివరించగా అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని పంచాంగ పఠన కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయంత్రం నుండి రాత్రి వరకు దేవాలయంలో భక్తుల సందడి కనిపించింది. అంతకుముందు వివిధ కళలలో నిష్ణాతులైన పలువురికి ఉగాది పురస్కారాలను దేవస్థానం పక్షాన అందజేస్తూ, వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ చిలుముల లావణ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, దేవస్థానం మాజీ చైర్మన్లు సంగనభట్ల దినేష్, జక్కు రవీందర్, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

**జూలపల్లి, ప్రభాతవార్త:** జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో గురువారం సాయంత్రము 6 గంటలకు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఉగాది పండుగ పర్వదినం సందర్భంగా సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పండితులు కొత్త సంవత్సరానికి సంబంధించిన శుభ ముహూర్తాలు, గ్రహస్థితులు, వర్షపాతం పరిస్థితులు, పంట దిగుబడులు వంటి అంశాలను వివరంగా తెలియజేశారు. ముఖ్యంగా రైతులు ఈ ఏడాది పంటల సాగు విధానాలపై సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎల్లంకి రాజన్న, తేలుకుంట పాలకవర్గం, వార్డు సభ్యులు మేకల శంకర్, గుడిసెల కృష్ణ, సంగెం వేణు గోపాల్, అడ్డగుంట నరసయ్య, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త



## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ

ధర్మపురి, ప్రభాతవార్త



ఉగాది పండగ పర్వదినం సందర్భంగా ధర్మపురి మున్నూరు కాపు సంఘం పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక నంది విగ్రహం సమీపాన ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్ చీపిరిశెట్టి రాజేష్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుతూ, స్థానికులకు ఉగాది పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి బండి మహేష్, కోశాధికారి బుక మహేష్, ఉపాధ్యక్షులు చల్ల రవి, ముత్తినేని లక్ష్మణ్, మున్నూరు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఉగాది సందర్భంగా క్రికెట్ పోటీలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:



ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని మల్లన్నపేట గ్రామంలో యువ నాయకుడు ఆవారి చందు ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గ్రామ యువత ఉత్సాహంగా పాల్గొని పోటీలను విజయవంతం చేశారు. ఈ పోటీల్లో ఉప్పు మనోజ్ జట్టు మొదటి బహుమతిని గెలుచుకోగా, అక్షయ టీమ్ రెండవ బహుమతిని సాధించింది. విజేతలకు నగదు బహుమతులు మరియు కప్పులను ఆవారి చందు అందజేశారు. ఈ కార్యక్రమంలో సఫారీ అధినేత గుండేటి శ్యామ్, కేడీసీసీ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ గాధం సంతోష్, మల్లన్నపేటకు చెందిన కిచెన్ దారపు వంశీ తదితరులు పాల్గొన్నారు.

## హోరాహోరీగా ఎడ్ల బండ్ల పోటీలు

**గొల్లపల్లి, ప్రభాతవార్త :** మండలంలోని మల్లన్నపేటలో నిర్వహించిన ఎడ్లబండ్ల పోటీలు హోరాహోరీగా సాగాయి. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మల్లన్నపేటలో భీముని గుట్ట వద్ద సర్పంచ్, ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. నిర్వాహకులు టెంకాయ కొట్టి జెండా ఊపి ఎడ్లబండ్ల పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో మొత్తం 20 ఎడ్లబండ్లు పాల్గొన్నాయి. పోటీలు ఉత్కంఠభరితంగా సాగగా, మొదటి బహుమతిని వెనుగుమట్ల నరేష్ గెలుచుకున్నారు. ఆయనకు బహుమతి దాత సర్పంచ్ సిద్ధెంకి లక్ష్మిమల్లారెడ్డి రూ.15,000 నగదు అందజేశారు. ద్వితీయ బహుమతిని మందమర్రి రాజశేఖర్ సాధించగా, ఉపసర్పంచ్ ముత్యాల స్వామి రూ.10,000 నగదు బహుమతిగా అందించారు. తృతీయ బహుమతిని షేక్ లాల్ మహమ్మద్ గెలుచుకోగా, గాజుల హనుమంతు, గంగన్నలు ఐదు వేల రూపాయలు బహుమతిని అందజేశారు. విజేతలకు నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో చుట్టూ పక్కల ప్రాంతాల ప్రజలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీలను ఆసక్తిగా వీక్షించారు.



# మైనారిటీల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది

**రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి, ప్రభాతవార్త





తెలంగాణలోని మైనారిటీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని ఎస్ హెచ్ గార్డెన్ లో గురువారం ధర్మపురి నియోజకవర్గంలోని అర్హులైన ముస్లింలకు మంత్రి లక్ష్మణ్ కుమార్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం పేదలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోఫా పంపిణీ చేయాలని నిర్ణయించడం జరిగిందని, అందులో భాగంగా నియోజకవర్గంలోని 2050 మంది ముస్లింలకు తోఫా పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలతో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నందయ్య, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ శాఖ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, చీపిరిశెట్టి రాజేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆ వార్నింగ్ కాంగ్రెస్ సీనియర్లకే

- ముఖ్యమంత్రి భాష బాధాకరం
- అధికారంలోకి వస్తే,వందేమాతరం గుర్తుండేలా చేస్తాం
- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. శనివారం కరీంనగర్‌లో మీడియా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలతో కలిసి ఉగాది వేడుకల్లో పాల్గొన్న ఆయన, రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు అసమ్మతి రాగాలు వినిపిస్తుండటంతో, వారిని హెచ్చరించేందుకే తొక్కుకుంటూ వచ్చా.. ఇంకా తొక్కుతాఖి అనే భాష రేవంత్ రెడ్డి వాడుతున్నారని విమర్శించారు. ప్రజలు ఆశీర్వదిస్తే పదవి వచ్చిందని చెప్పాల్సింది పోయి, ఇలాంటి అహంకారపూరిత భాష వాడటం ప్రజలు అసహ్యించుకుంటున్నారనీ తెలిపారు. వందేమాతరం వివాదంపై మౌనం ఎందుకు..? శాసనసభలో వందేమాతరం గేయ ఆలాపనను ఎంఐఎం ఎమ్మెల్యేలు బహిష్కరించడాన్ని బండి సంజయ్ ఖండించారు. జాతీయ గేయాన్ని అవమానించినా స్పీకర్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. బీజేపీ అధికారంలో ఉంటే ఎంఐఎం నేతల మెడలు వంచి వందేమాతరం పాడించేవాళ్లమనిసంచలన వాఖ్యలు చేశారు. భారతీయతను గౌరవించని వారిని కటకటాల్లోకి నెట్టేవాళ్లమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు దాదాపు రూ.41,000 వేల కోట్లు బాకీ పడిందని వివరించారు.. ఒక్కో రైతుకు ఎకరాకు రూ.30,000, వ్యవసాయ కూలీలకు రూ.36,000 చొప్పున ప్రభుత్వం ఇవ్వాల్సి ఉందన్నారు. తక్షణమే ఈ బకాయిలను రైతుల ఖాతాల్లో జమ చేయాలని, లేదంటే కాంగ్రెస్ మంత్రులను, ఎమ్మెల్యేలను నిలదీయాలని రైతులకు పిలుపునిచ్చారు.

**◆మూసీ ప్రక్షాళనపై వైఖరి**

మూసీ నది పునరుజ్జీవానికి బీజేపీ వ్యతిరేకం కాదని, కానీ పేదల ఇళ్లను కూల్చడాన్ని సహించబోమని బండి సంజయ్ పునరుద్ఘాటించారు. గుజరాత్‌లోని సబర్మతి తరహాలో బాధితులకు ఇళ్లు కట్టించి, అన్ని హామీలు నెరవేర్చిన తర్వాతే ప్రక్షాళన చేపట్టాలని డిమాండ్ చేశారు. తనకు కేటాయించిన శాఖపై మంత్రి శ్రీధర్ బాబు చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తూ.. కేంద్రంలో హోంశాఖ అత్యంత కీలకమైనదని, ప్రధాని మోదీ తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు ఇచ్చారని చెప్పారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు సముచిత స్థానం కల్పించిన ఘనత బీజేపీదేనని ఆయన పేర్కొన్నారు.

# ఒత్తిడిని దూరం చేసుకోవడానికి క్రీడలు తోడ్పడుతాయి

- పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ
- పోలీస్ వర్సెస్ జర్నలిస్టుల క్రికెట్ మ్యాచ్
- 24 పరుగుల తేడాతో గెలిచిన పోలీస్ జట్టు

పెద్దపల్లి, ప్రభాతవార్త:





ఒత్తిడిని దూరం చేసుకోవడానికి క్రీడలు తోడ్పడుతాయని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ అన్నారు. గురువారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఐఎంఏ హెల్త్ కప్ ట్రోఫీలో భాగంగా పోలీస్ వర్సెస్ జర్నలిస్టుల క్రికెట్ మ్యాచ్ ఆద్యంతం ఆసక్తిగా కొనసాగింది. ఈ మ్యాచ్ ప్రారంభించిన ఏసిపి గజ్జి కృష్ణ మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా ప్రతీ ఉద్యోగి పని ఒత్తిడికి గురికావలసి వస్తుందని, దీంతో కొంత మానసిక ప్రశాంతతకు దూరం అవుతారని అభిప్రాయపడ్డారు. ఇలాంటి క్రీడల వల్ల ఒత్తిడిని దూరం చేసుకోవడానికి, తిరిగి విధులను మరింత ఆసక్తిగా చేసుకోవడానికి తోడ్పడుతాయని తెలిపారు. హెల్త్ కప్ నిర్వహిస్తున్న వైద్యులు రేగళ్ళ రమాకాంత్, ప్రణీత్ తదితరులను అభినందించారు. ఈ మ్యాచులో టాస్ గెలిచిన జర్నలిస్టుల జట్టు ఫీల్డింగ్ ఎంచుకోగా, బ్యాటింగుకు దిగిన పోలీస్ జట్టు 10 ఓవర్లలో 85 పరుగులు చేసింది. సిఐ ప్రవీణ్ హాఫ్ సెంచరీతో రాణించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. 86 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన జర్నలిస్టుల జట్టు 4 వికెట్లు కోల్పోయి 61 పరుగులు మాత్రమే చేసి ఓటమి చెందింది. జర్నలిస్టుల జట్టులో బెజ్జంకి నరేష్ 38 పరుగులతో టాప్ స్కోరరుగా నిలిచారు. పోలీస్ జట్టు తరపున సిఐ ప్రవీణ్, ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్, ఎస్.ఐలు జలగం లక్ష్మణ్ రావు, బుద్దె మల్లేష్, నరేష్, శ్రవన్, ఎన్ శ్రీధర్, కానిస్టేబుల్ వెంకట్ రెడ్డి, అలీం, మనోజ్ క్రికెట్ ఆడారు. 24 పరుగుల తేడాతో గెలిచిన పోలీస్ జట్టు విజయాన్ని అందుకోగా, సిఐ ప్రవీణ్ కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది.

## ప్రభుత్వ విప్‌గా

# పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ప్రభుత్వ విప్‌గా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు నియమితులయ్యారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం ముగ్గురు ఎమ్మెల్యేలను విప్‌లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా, అందులో పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే విజయ రమణరావుకు చోటు దక్కింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులను వెలువరించారు. విజయరమణరావుకు ఈ కీలక బాధ్యతలు అప్పగించడంతో పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకుంటున్నారు.

**❖అంచెలంచెలుగా ఎదుగుతూ..**

విజయరమణరావు రాజకీయ ప్రస్థానం 1983లో తెలుగుదేశం పార్టీతో ప్రారంభమైంది. 1993 నుంచి 1995 వరకు జూలపల్లి మండల టీడీపీ అధ్యక్షుడిగా, 1995 నుండి 2000 వరకు జూలపల్లి జెడ్పీటీసీగా పనిచేశారు. అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా తెలుగు యువత అధ్యక్షుడిగా, జిల్లా టీడీపీ కార్యదర్శిగా, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మరియు వైస్ ప్రెసిడెంట్‌గా వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించారు. 2009లో మొదటిసారిగా టీడీపీ తరపున ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2010 నుండి 2017 వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా కొనసాగిన ఆయన, 2017 అక్టోబర్‌లో రేవంత్‌రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి నుండి రెండోసారి ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించి, ఇప్పుడు ప్రభుత్వ విప్‌గా కీలక పదవిని దక్కించుకున్నారు.

# ముస్లిం సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**⊙కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**

మెట్ పల్లి, ప్రభాతవార్త:




ముస్లిం సోదరుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తెలంగాణలో పేద ముస్లింలకు రంజాన్ కిట్ పంపిణీలో భాగంగా.. పట్టణ 21వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాలతో జువ్వాడి కృష్ణారావు, మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ల ఆధ్వర్యంలో ముస్లిం పేదలకు గురువారం రంజాన్ కిట్ లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ.. ముస్లిం లకు తెలంగాణ ప్రభుత్వం తరపున కిట్ లను పంచడం వలన పేదల ఇళ్లలో పండుగ వాతావరణం ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి అని, ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ.. ముస్లిం లకు ఈవిధంగా కిట్ లను పంచడం చాలా సంతోషం అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మార్కజీ ఇంతేజామి సెంట్రల్ కమిటీ అధ్యక్షులు అఖ్తర్ జానీ, మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా అజీమ్, మాసుల ప్రవీణ్, బత్తుల నరేష్, పందిరి రమేష్, రెబ్బాస్ మహేష్, గుడికందుల అజయ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ ముఖీం, మహ్మద్ ఖలీద్, నదీమ్, షేక్ మహ్మద్, రయీస్, లతీఫ్, కలిమ్ ఖాన్, మస్జిద్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ వాసే, యం.డి. అహ్మద్, మహ్మద్ వాసె, కార్య వర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జీవన్ రెడ్డి నివాసంలో ఉగాది పంచాంగ శ్రవణం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల** జిల్లా కేంద్రంలోని జీవన్ రెడ్డి నివాసంలో బ్రహ్మశ్రీ పాలేపు చంద్రశేఖర్ శర్మ చే గురువారం పంచాంగ శ్రవణము నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జీవన్ రెడ్డి కుటుంబ సమేతంగా పాత్రులు అయ్యారు వారితో పాటు కౌన్సిలర్స్ మాజీ కౌన్సిలర్స్ సీనియర్ నాయకులు వివిధ మండల నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



